




నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

ప్రకాశం బాపట్ల

ఆదివారం | 7 సెప్టెంబరు 2025 | పేజీలు 8


## సూపర్ సిక్స్.. సూపర్ హిట్ సభలో
# రాప్తాడు సత్తా చూపాలి



**మహిళా లోకం పెద్ద ఎత్తున తరలిరావాలి**

**పార్టీ శ్రేణులకు దిశా నిర్ధేశం చేసిన నేతలు**

**కూటమి పాలనలో సంతోషంగా ప్రజలు**

**దుర్మార్గపు పాలనలో ప్రజలకు తీవ్ర ఇబ్బందులు**

**ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తున్నాం**

**ప్రణాళికాబద్ధంగా రాష్ట్ర సమగ్రాభివృద్ధి**

**పర్చూరు ఎమ్మెల్యే సాంబశివరావు, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత పిలుపు**

**సూర్యప్రతినిధి, ఒంగోలు**

అనంతపురంలో జరగబోయే సూపర్ సిక్స్-సూపర్ హిట్ విజయోత్సవ సభకు పెద్ద ఎత్తున తరలివచ్చి రాప్తాడు నియోజక వర్గంలో టీడీపీ సత్తా ఏంటో చూపిద్దామని రాప్తాడు కో ఆర్డినేటర్, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత పిలుపు నిచ్చారు. శనివారం రాప్తాడు లోని పరిటాల రవీంద్ర భవన్ లో ఈనెల 10న విజయోత్సవ సభ జరగనున్న నేపథ్యంలో దీనిని విజయవంతం చేసేందుకు నియోజకవర్గ సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మరోవైపు పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు మాట్లాడుతూ రాప్తాడు తెలుగు దేశం పార్టీకి కంచుకోట అన్నారు. ఇక్కడి ప్రజలు పరిటాల కుటుంబాన్ని, టీడీపీని ఎంతగా ఆదరిస్తున్నారో అందరికీ తెలుసునని చెప్పారు. ఇప్పుడు మనకు అత్యంత సమీపంలోనే రాష్ట్ర స్థాయిలో విజయోత్సవ సభ నిర్వహిస్తున్న నేపథ్యంలో దీనిని విజయవంతం చేయాల్సిన బాధ్యత కూడా మనపై ఉందన్నారు. రాష్ట్రంలో ఎక్కడ ఏ సభ జరిగినా రాప్తాడు నుంచి భారీ కార్యకర్తలు తరలివస్తార న్నారు. ఇప్పుడు అదే స్ఫూర్తితో భారీగా జనం వచ్చేలా చూడాల న్నారు. గత వైసిపి దుర్మార్గ పాలనలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని,



కూటమి ప్రభుత్వ పాలనలో ప్రజలు ఆనందంగా ఉన్నారన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి ప్రతి హామీని అమలు చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుకే దక్కిందన్నారు. గతంలో జగన్మోహ న్‌రెడ్డి లాగా ఇచ్చిన మాట తప్పలేదని ప్రతి హామీని నెరవేరుస్తు న్నామన్నారు. సూపర్ సిక్స్ పథకాలపై ప్రజల్లో మంచి స్పందన ఉందని మరీ ముఖ్యంగా మహిళలు ఈ ప్రభుత్వ

**మిగతా 6లో**




# బీచ్ ఫెస్టివల్‌కు ఏర్పాట్లన్నీ పూర్తి చేయాలి

**సూర్యలంక, రామాపురం వేదికగా మూడు రోజుల పాటు జరగనున్న వేడుకలు**

**జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధుల, వ్యాపారులతో చర్చించిన కలెక్టర్ వెంకటమురళి**

**సూర్యప్రతినిధి, బాపట్ల**

ప్రపంచ పర్యాటక దినోత్సవ సందర్భంగా సూర్యలంక బీచ్‌లో బీచ్ ఫెస్టివల్‌ను ఘనంగా నిర్వహించుటకు చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ జె.వెంకటమురళి తెలిపారు. శనివారం స్థానిక కలెక్టరేట్‌లోని వీక్షణ సమావేశ మందిరంలో రియల్ ఎస్టేట్, బంగారు నగల వ్యాపారులు, బీచ్ రిసార్ట్ యాజమాన్యం, రైస్ మిల్లర్స్, పెట్రోల్ బంక్, ఎరువులు, విత్తనాల వ్యాపార సంఘ సభ్యులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 27న ప్రపంచ పర్యాటక దినోత్సవ సంద ర్భంగా సూర్యలంక బీచ్‌లో రాష్ట్ర స్థాయిలో బీచ్ ఫెస్టివల్ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. బీచ్ ఫెస్టివల్ కార్యక్రమాలను ఈనెల 26, 27, 28 తేదీలలో సూర్యలంక బీచ్, రామాపురం బీచ్‌లలో నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమాలకు ఇతర రాష్ట్రాల నుంచి ప్రజలు ఎక్కువ



సంఖ్యలో వచ్చే అవకాశం ఉందని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా, పర్యాటక రంగాన్ని అభివృద్ధి పరిచే విధంగా ఈ

**మిగతా 6లో**

# బాపట్ల జిల్లాలో ఘోర ప్రమాదం

**ద్విచక్రవాహనాన్ని ఢీకొన్న ఏఆర్ పోలీస్ లారీ - ఇద్దరు దంపతులు మృతి, మరొక వ్యక్తికి తీవ్ర గాయాలు**

**ఏఆర్ పోలీస్ లారీ డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్న పోలీసులు - మృతి చెందిన దంపతులు పొన్నూరువాసులుగా గుర్తింపు**

బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల : బాపట్ల పట్టణం శివారులో శనివారం రాత్రి ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో దంపతులు ఇద్దరు దుర్మరణం చెందారు. అందిన వివరాలు మేరకు... పొన్నూరు నియోజకవర్గం, నిడుబ్రోలు శ్రీనగర్‌కాలనీకి చెందిన మురళి (35), అతని భార్య లక్ష్మీ తిరుపతమ్మ (32) దంపతులు ఇద్దరూ ద్విచక్ర వాహనంపై వెళ్తుండగాఇ పట్టణంలోని మూర్తి రక్షణ నగర్ సమీపంలో వెనుకనుంచి వచ్చిన ఏఆర్ పోలీసులు వినియోగించే మినీ లారీ ఢీకొట్టింది. దీంతో ద్విచక్రవాహనంపై వెళ్తున్న భార్యాభర్తలు ఇద్దరూ కిందపడి అక్కడికక్కడే మృతి చెందారు. అయితే అదే రోడ్డులో ఘటన







సమయంకు ముందు మరో ద్విచక్ర వాహనాన్ని కూడా పోలీసుల లారీ డ్రైవర్ ఢీకొనడంతో బాపట్ల పట్టణానికి చెందిన ధనుష్ సాయి, మరో ఇద్దరు యువకులు ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనాన్ని కూడా ఢీకొట్టినట్టు సమాచారం. ముగ్గురు యువకుల్లో ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి. ఆ వెంటనే దంపతులు ప్రయాణిస్తున్న ద్విచక్రవాహ నాన్ని ఢీ కొట్టిన్నట్లు స్థానికులు చెబుతున్నారు. ఈ ప్రమాదంలో లారీ అదుపుతప్పి రోడ్డుపక్కన ఉన్న చెట్టుకు ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో లారీ డ్రైవర్‌కు మాత్రం ఎలాంటి గాయాలు కాలేదు. స్థాని కులు వెంటనే పోలీసులకు సమా చారం అందించారు. స్థానికుల సమా చారం మేరకు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేశారు. లారీ డ్రైవర్ మనోజ్ మద్యం మత్తులోనే వాహనం నడిపడంతో ఈ ప్రమాదానికి కారణమని ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. ఈ ఘటన తో స్థానికంగా విషాదం నెలకొంది. పోలీసులు మృతదేహాలను పోస్టు మార్టం నిమిత్తం బాపట్ల ఏరియా ఆస్పత్రికి తరలించారు. లారీ డ్రైవర్ ఫూటుగా మద్యం తాగి ఉండటంతో ప్రమాదం జరిగిందని స్థానికులు చెబుతున్నారు. పోలీసులు డ్రైవర్ మనోజ్‌ను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేశారు.

సూర్య www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

# సీఎం రిలీఫ్ ఫండ్ పేద వర్గాలకు వరం: ఎమ్మెల్యే



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: ముఖ్య మంత్రి సహాయ నిధి ఫండ్ పేద వర్గాలకు ఎంతో మేలు చేకూరుస్తుందని ఎమ్మెల్యే ఆనందబాబు అన్నారు. భట్టిప్రోలు మండల పరిధిలో 12 మందికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఆయన అందించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి భట్టిప్రోలు మండలం భట్టిప్రోలు గ్రామానికి చెందిన నలుగురు,అద్దేపల్లి గ్రామానికి చెందిన ఇద్దరు,ఐలవరం గ్రామానికి చెందిన ఇద్దరు,పల్లెకోన గ్రామానికి చెందిన ఇద్దరు, కోనేటి పురం, గుత్తావారిపాలెం గ్రామాలకు చెందిన నలు గురు అనారోగ్యంతో ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్సలు చేయించుకున్నారు. తదుపరి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి చెక్కు రూపంలో భట్టిప్రోలు గ్రామంకు చెంది నసయ్యద్ అబ్దుల్ కలాంకు రూ 46,681 లు,షేక్ ఫాతిమున్నిసాకు రూ 20,000 లు,పెరు మాళ్ళ శ్రీదేవికి రూ 16,326లు చల్లపల్లి దుర్గా మణికంఠకు రూ 15,000లు అద్దేపల్లి గ్రామ నివాసి కథం సంజీ వరావు కు రూ 35,000 లు, యడ్ల నాంచారమ్మ కు రూ 20,500 లు, ఐలవరం గ్రామానికి చెంది న శౌంరి భాను చందర్‌కు రూ 1,20,744 లు, పంచుమర్తి విమలాదేవికి రూ 95,278 లు, పల్లెకోన గ్రామ నివాసి కంభం సల్మాన్ కు రూ 42,100 లు,ఒడుగు కోటేశ్వరరావుకు రూ 16,418 లు, కోనేటిపురం గ్రామానికి చందిన జంపని సునీత రూ 42,000 లు, గుత్తావారిపాలెం గ్రామానికి చెందిన తెనాలి జయరావుకు రూ 20, 000 లు,మొత్తం రూ 4,90,047లు మం జూరు చేసి ఉన్నారు. కుటుంబ సభ్యులకు చెక్కుల రూపంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే ఆనందబాబు అందించారు.



## దాతృత్వాన్ని చాటిన షాలెంరాజు

అమృతలూరు(భట్టిప్రోలు) మేజర్‌న్యూస్: అమృతలూరు మండలం మూల్పూరు గ్రామానికి చెందిన ఉప్పలపాటి ఏసోబు భార్య ఉప్పలపాటి మరియమ్మ శనివారం అనారోగ్యంతో మరణించారు.ఈ విషయం తెలుసు కున్న గ్రేస్ ఫౌండేషన్ అధినేత డాక్టర్ కైతేపల్లి షాలెం రాజు వారి కుటుంబా న్ని పరామర్శించి,ఓదార్చి వెంటనే తమ కుటుంబానికి మట్టి ఖర్చుల నిమిత్తం రూ 5000 లు అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పెరవలి మస్తాన్, బందేలకోటయ్య.రాజు బందెల సురేష్.మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.



## అద్దంకిలో నీడనిచ్చే చెట్లు నరికివేత

అద్దంకి, మేజర్‌న్యూస్: అద్దంకి పట్టణంలోని సింగరకొండ రహదారిలో ముస్లిం ప్రార్ధన మందిరం పక్క బజారులో నీడనిచ్చే చెట్లను శుక్రవారం రాత్రి ఎటువంటి అనుమతులు లేకుండా నిర్దాక్షిణ్యంగా నరికి వేశారు. దశాబ్ధ కాలం క్రితం అప్పటి 19 వ వార్డు కౌన్సిలర్ మహబూబ్ బాషా సొంత ఖర్చుల(2 లక్షలు) తో రాజమండ్రి, కడియం నుంచి మొక్కలు తెప్పించి నాటించారు. వాటి సంరక్షణగా వెదురు కర్రలతో కంచెను ఏర్పాటు చేసి వాటి రక్షణ బాధ్యతను కూడా తానే చేపట్టాడు. వీటి నీడన అనేక మంది కార్మికులు మధ్యాహ్న సమయంలో సేద తీరేవారు. అలాంటి చెట్లను నిర్లక్ష్యంగా నరికివేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సిందిగా ఆయన అధికారులను కోరారు.



## నవరాత్రుల నిర్వహణకు రూ.25,116 నగదు అందజేత

నగరం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన నగరం-గిరిపురంలో వేంచేసియున్న శ్రీ లక్ష్మీ పద్మావతి సమేత వేంకటేశ్వరస్వామి దేవస్థానం అన్ని వసతులతో ఉండటం తీర ప్రాంతవాసుల అదృష్టమని స్థానిక మండల తహశీల్దారు జి. నాంచారయ్య అన్నారు. శనివారం దేవి శరన్నవరాత్రులు సందర్భంగా పూజా కార్యక్రమంలో ఆయన పాల్గొని నవరాత్రుల నిర్వహణకు రూ. 25,116 నగదు అందజేశారు. కృష్ణా జిల్లా, అవనిగడ్డ మండలం, కొక్కిలిగడ్డ కొత్తపాలెం గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు చందన రంగారావు అమ్మవారికి 20 వేల రూపాయిల వ్యయం కాగల పది పట్టుచీరె లు అందజేశారు. దేవస్థానం వేద పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించగా, ఆలయ నిర్వాహకులు తహశీల్దారు నాంచారయ్య, రంగారావులను సత్కరించి, భక్తులకు అన్నవితరణ గావించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మట్ట శ్రీనివాసరావు, సిహెచ్‌వివిఎస్ఎస్ ప్రసాద్, తాడివాక హరిప్రసాద్, యార్లగడ్డ చింతయ్య తదితరులు పాల్గొన్నారు.

## మాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకున్న ఇఓ



సీఎస్ పురం, మేజర్ న్యూస్: ప్రసిద్ధిగాంచిన ప్రము ఖ పుణ్యక్షేత్రమైన మాల కొండ మాల్యాద్రి లక్ష్మీనరసిం హస్వా మిని మిట్టపా లెం శ్రీనారా యణస్వామి దేవస్థానం కార్యనిర్వాహణాధికారి శ్రీగిరి రాజునరసింహబాబు శని వారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా దేవస్థానం సిబ్బంది,అర్చకుల బృందం ఈఓ నరసింహబాబుకు ప్రత్యేక స్వాగతం పలికి పూజలు చేసి తీర్థప్రసాదాలు అందజేసి స్వామివారి శేషవస్త్రంతో సత్కరించి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్‌టిఐ వెబ్ పోర్టల్ ద్వారా దరఖాస్తులు



అద్దంకి, మేజర్‌న్యూస్: ఆర్.టి.ఐ వెబ్ పోర్టల్ ద్వారా దరఖాస్తుల స్వీకరణ జరగనున్నట్లు రాష్ట్ర ముఖ్య సమాచార కమిషనర్ ఆర్ మహబూబ్ బాషా అన్నారు. పట్టణంలోని ఆర్ అండ్ బ బంగ్లా వద్ద ఆయన విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత సమాచార హక్కు చట్టానికి కూడా సాంకేతికత జత కలిసిందన్నారు. రూ.1.80 కోట్ల వ్యయంతో నూతన పరికరాలు అమర్చడం జరిగిందని ఫలితంగా సమాచా రహక్కు చట్టం పోర్టల్ ప్రవేశ పెట్టబడిందని అన్నారు. స.హ చట్టం ద్వారా ప్రజలు కోరిన సమాచారం 30 రోజుల్లోపు అందించాలని అలా జరగని పక్షంలో సమాచార కమిషన్ ఫిర్యాదులు స్వీకరించి పరిష్కరిస్తుందన్నారు. మంగళగిరిలోని రాష్ట్ర కార్యాలయం ద్వారా విన్నూత్న సేవలకు శ్రీకారం పలికినట్లు చెప్పారు. స్మార్టు ఫోన్ కలిగిన వారు ప్రత్యక్ష విచారణకు హాజరయ్యే సదుపాయం కల్పించినట్లు చెప్పారు. సుమారు 35 వేల మంది ప్రభుత్వ అధికారులకు ఈ విధానం ఉకరిస్తుందన్నారు. గతంలో తమ వాదనలు వినిపించేందుకు ప్రత్యక్షంగా హాజరు కావాల్సి వచ్చేదని. ఇపుడు సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగిస్తూ స్మార్టు ఫోనాద్వారా హాజరు కావచ్చున్నారు. త్వరలో ప్రత్యక్ష ప్రసారం రాబోతుందన్నారు. దృశ్య, శ్రవణ సాధనాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

## సచివాలయ ఉద్యోగులపై అదనపు పనిభారం



బాపట్ల, మేజర్‌న్యూస్: సచివాలయ ఉద్యోగుల శక్తిని నిర్వర్యం చేసేలా అధికార వర్గాలు ప్రవర్తిస్తున్న తీరుపై రాష్ట్రవ్యాప్తంగా సచివాలయ ఉద్యోగులు నిరసన వ్యక్తం చేస్తున్నా మని సచివాలయ ఉద్యోగి జేఏసీ నాయకుడు సామ్యూల్ అన్నారు. గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల ఆత్మగౌర సమస్యకు కారణం అవుతున్న నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా జేఏసీ నిరసన కార్యక్రమాలను శనివారం చేపట్టారు. ఈ సందర్భంగా నాయ కులు మాట్లాడుతూ ఉద్యోగుల బాధను పలు మార్లు అధికారులకు వినతి పత్రాల ద్వారా తెలి యజేసినప్పటికీ ఎటువంటి స్పందన లేక పోవ డంతో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్ర మాలు చేస్తున్నామన్నారు. ప్రభుత్వానికి వ్యతి రేకం కాదని తమ విధులు భారం కావడంతో తమ సమస్యను తెలుపుకోవడానికి మాత్రమే ఈ నిరసన కార్యక్రమాన్ని ప్రారంభించామన్నారు. వాలంటీర్లు ఉన్న సమయంలో ఒక క్లస్టర్ కు పరిమితమై నిర్వహించిన విధులను సచివాలయ ఉద్యోగులకు ఒకటి కంటే ఎక్కువ క్లస్టర్లకు మ్యాపు చేసి బలవంతంగా ఇంటింటికి తిరిగి విధులు అప్పగిస్తున్నారని తాము యంత్రాలం కాదని మనుషులమనే విషయాన్ని ప్రభుత్వం గుర్తించాలన్నారు. ఇప్పటికైన సచివాలయ ఉద్యోగుల పట్ల చిన్నచూపు విడనాడాలని చెప్పారు.అనంతరం మున్సిపల్ డిఈ కృష్ణారెడ్డికి వినతి పత్రం అందజేశారు.

## వ్యక్తిగత పరిశుభ్రతను బాలికలు పాటించాలి



చుండూరు(భట్టిప్రోలు)మేజర్ న్యూస్: కిశోరి బాలికలు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని చుం డూరు సెక్టార్ ఐసిడిఎస్ సూపర్వైజర్ శకుంతల అన్నారు. శనివారం దుండిపాలెం జిల్లా పరిషత్ హై స్కూల్ లో సూపర్వైజర్ శకుంతల ఆధ్వర్యం లో మిషన్ శక్తి సంకల్ప భేటీ బచావో బేటి పడావో కార్యక్రమంలో భాగంగా కిశోర బాలికలకు అవగాహన సదస్సు నిర్వహిం చారు. ఈ సమావేశంలో శకుంతల మాట్లాడు తూ సమాజంలో బాలికల పట్ల అసమానతలను విడనాడాలన్నారు. చిన్నతనం నుండే బాలురు మరియు బాలికలకు సమాన భావాన్ని పెంపొం దించాలన్నారు.బాలికల రుతుక్రమ సమయంలో పరిశుభ్రత పాటించాలన్నారు. బాల్యవివా హాలను నిర్మూలించే దిశగా ప్రతి ఒక్కరు కృషి చేయాలి అన్నారు.ప్రభుత్వ ఆదేశాల మేరకు సెప్టెంబర్ 2 నుండి 12వ తేదీ వరకు ప్రతి అంగన్వాడి కేంద్రంలో మిషన్ శక్తి బేటి బచావో బేటి పడావో కార్యక్రమం జరుగుతుం దన్నారు.కార్యక్రమంలో వైద్యాధికారి శ్రీనిధి, హెచ్ విధవనం ఏఎన్ఎం విజయ్ కుమారి, ప్రధానోపాధ్యాయులు జిలాని,ఎం ఎల్ హెచ్ పి ప్రశాంతి,ఆశా కార్యకర్తలు మల్లేశ్వరి,బాల శౌరిమ్మ,అంగన్వాడి కార్యకర్తలు వెంకటే శ్వరమ్మ, భ్రమరాంబ, హైమావతి, అనూష, నాగేంద్రమ్మ,కిశోరి బాలికలు పాల్గొన్నారు.



## మంత్రి నాదెండ్లను కలసిన జనసేన మహిళా నేత తులసికుమారి

బాపట్ల, మేజర్‌న్యూస్: తూర్పు సత్రం చైర్మన్‌గా నియమించబడిన జనసేన పార్టీ ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యదర్శి గుంటుపల్లి తులసి కుమారి శనివారం జనసేన పార్టీ పొలిటికల్ ఎఫైర్స్ కమిటీ చైర్మన్, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. జనసేన పార్టీ విధి విధానాలపై కొద్దిసేపు మాట్లాడారు. కార్యక్రమంలో కర్లపాలెం మండల అధ్యక్షులు, మార్కెట్ యార్డు డైరెక్టర్ గొట్టిపాటి శ్రీకృష్ణ, కారుమూరి అంజనేష్, తిరుమలశెట్టి దయ సాగర్ తదితరులు ఉన్నారు.



## ఉత్తమ ఉపాధ్యాయురాలకు సన్మానం

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని ఆనికాళ్ళపల్లె ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జె.భారతి ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయురాలుగా మెమొంటో, ప్రశంసాపత్రం అందుకున్న సందర్భంగా అవార్డు గ్రహీత భారతిని శని వారం పాఠశాలలో అంగన్వాడీ టీచర్ షేక్ షహనాజ్, పియ ఒసి ప్రతినిధులు సన్మానించారు. సన్మాన గ్రహీత జె.భారతి, ఉపాధ్యాయురాలు ఆలేఖ్య, అంగన్వాడీ టీచర్ షహనాజ్, పియంసి చైర్మన్ షేక్ ఆఫ్రోజ్, మినీ అం గన్వాడీ టీచర్ షేక్ హసీనా, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



## జీవామృతంతో భూమికి జీవం

టంగుటూరు, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ కమ్యూనిటీ నాచురల్ ఫామింగ్ వారి ఆధ్వర్యంలో టంగుటూరు మండలం కందులూరు గ్రామంలో రైతు రామ్మూర్తి నిమ్మ తోటలో ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో ప్రతి 21 రోజులకు 200 లీ. ద్రవ జీవ అమృతం తయారు చేసి నిమ్మ మొక్కలకి అందేవిదంగా చూసుకొంటే ఎటువంటి చీడలు మొక్క దరిదాపులకు రావని రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, ఐసిఆర్పి అడుసు మల్లి సుజాత, అహ్మద్ బాషా, ప్రకృతి వ్యవసాయ యూనిట్ ఇన్చార్జ్ విజయలక్ష్మి రైతులు పాల్గొన్నారు.

# యూరియా విషయంలో రైతులకు ఆందోళన వద్దు

జిల్లాలో యూరియా కొరత లేదు

రైతులకు అవగాహన కల్పించాలంటూ అధికారులకు సూచించిన కలెక్టర్ వెంకటమురళి



**సూర్య ప్రతినిధి బాపట్ల:** సాగుభూమి సామర్థ్యం మేరకు రైతులకు సూచించిన మోతాదులోనే యూరియా వాడాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి తెలిపారు. యూరియా వినియోగంపై వ్యవసాయ శాఖ అధికారులతో శనివారం స్థానిక కలెక్టరేట్‌లో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు యూరియా కొరత రానివ్వకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని చెప్పారు. నియమితులైన ఎన్ఫోర్స్‌మెంట్ టీంలోని అధికారులంతా క్షేత్రస్థాయిలో పక్కాగా విధులు నిర్వహించాలన్నారు. మండల, గ్రామస్థాయిలోని వ్యవసాయశాఖ అధికారులు సమావేశాలు నిర్వహించుకోవాలన్నారు. గత ఏడాది జిల్లాలో 88వేల హెక్టార్లలో వరి పంటలు సాగు చేయగా, ప్రస్తుతం 90వేల హెక్టార్లకు వరిసాగు పెరిగిందన్నారు. ఈ సంవత్సరం ఆగస్టు, సెప్టెంబర్ నెలలలో 2.24 లక్షల ఎకరాలలో రైతులు వరి సాగు ప్రారంభించినట్లు తెలిపారు. పంటల సాగును దృష్టిలో ఉంచుకుని 20వేల టన్నుల యూరియా కావాలని అంచనా వేశామన్నారు. ప్రభుత్వం నుంచి ఇప్పటివరకు 21,609 టన్నుల యూరియా జిల్లాకు విడుదల అయిందన్నారు. రైతులకు సరిపడా యూరియా అందుబాటులోనే ఉందని, ఎలాంటి ఆందోళన చెందవద్దని కలెక్టర్ వెంకట మురళి చెప్పారు. శాస్త్రవేత్తల సూచనల మేరకు మాత్రమే యూరియా వాడాలన్నారు. అధిక మోతాదులో వేస్తే కలిగే నష్టాలను రైతులకు వివరించాలన్నారు. అన్ని గ్రామాలలో టాం టాం వేయించాలన్నారు. క్షేత్రస్థాయి వ్యవసాయ శాఖ అధికారులు, వ్యవసాయ సహాయకుల ద్వారా రైతులకు విస్తృత అవగాహన కల్పించాలన్నారు. అవగాహన లేకుండా యూరియా వాడరాదన్నారు. యూరియా కొరత లేదనే విషయాన్ని రైతులకు అర్థమయ్యేలా చెప్పాలన్నారు. ఎక్కడ ఎలాంటి సమస్యలు రాకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో ఇంచార్జి సంయుక్త కలెక్టర్, డిఆర్ఓ జి.గంగాధర్ గౌడ్, వ్యవసాయశాఖ అధికారి అన్నపూర్ణ, డిసిఓ శ్యాంసన్, మార్కెఫెడ్ జిఎం కరుణశ్రీ, వ్యవసాయ శాఖ ఏడీలు, తదితరులు పాల్గొన్నారు.

## బొబ్బూరిని సత్కరించిన యువనేత బోయినరాయుడు, నాయకులు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల టిడిపి అధ్యక్షుడుగా బొబ్బూరి రమేష్, పట్టణ అధ్యక్షుడుగా బత్తులవెంకటాద్రి శనివారం భాద్యతలు స్వీకరించిన సందర్భంగా టిడిపి యువనేత బోయినరాయుడు, పలువురు నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా స్థానిక మండల టిడిపి కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో బొబ్బూరిరమేష్ రాజేశ్వరిలను అదేవిధంగా బత్తుల వెంకటాద్రిని ఘనంగా సన్మానించి అభినందన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సన్మాన గ్రహీతలు మండల టిడిపి అధ్యక్షుడు, మాజీ వైస్ ఎంపిపి బొబ్బూరి రమేష్ రాజేశ్వరి, పట్టణ అధ్యక్షుడు వెంకటాద్రి, నాయకులు బోయిన రాయుడు, టి.వెంకటేశ్వర్లు, బోయిన మాలకొండయ్య, యస్.పీరయ్య నాయుడు, రేనాటి నారాయణ, కటారి గోపి, కె.నరసయ్య, యస్.కిరణ్, జివియస్, పలువురు అభిమానులు పాల్గొన్నారు.

# నిమజ్జనంలో అపశ్రుతి

గుండమాల సముద్ర తీరంలో అలల ఉధృతికి ఇద్దరు మృతి

మోటుమాల గ్రామంలో విషాదఛాయలు

ఇద్దరి మృతి పట్ల మంత్రి డాక్టర్ స్వామి దిగ్భ్రాంతి





కొత్తపట్నం, మేజర్‌న్యూస్: గణేష్ నిమజ్జనానికి వెళ్లి గుండుమల బీచ్‌లో ఇద్దరు మృతి చెందిన సంఘటన శనివారం మధ్యాహ్నం జరిగింది. ఇద్దరి మృతి పట్ల జిల్లా మంత్రి డా. డోల శ్రీబాలవీరాంజనేయస్వామి దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. వివరాల్లోకి వెళితే మోటు మాల గ్రామానికి చెందిన పురిని నాగరాజు(50),మరో మృతుడు పురిని పాల చంద్రరావు (45) నిమజ్జన సమయంలో సముద్రంలోకి వెళ్లి అలలు ఉధృతికి తట్టుకోలేక సముద్రంలో వెళ్లి మృతి చెందారు. ఇద్దరు ఆడపిల్లలు ఒక మగ పిల్లలు ఉన్నట్లు తెలియజేశారు. మృతులు ఇద్దరికీ చిన్న పిల్లలు కావడంతో తల్లి దండ్రులు శోకసముద్రంలో మునిగారు. మోటుమాల గ్రామం మొత్తం శోక సముద్రంలో మునిగి పోయింది. మోటుమాల గ్రామంలోని వినాయక నిమజ్జనాలు అన్ని ఒకేరోజు గుండమాల సముద్ర తీరంలో జరుపుకుంటారు. ఈ సంవత్సరం కూడా శనివారం నిమజ్జనాలు మధ్యా హ్నం ఒంటిగంటకు నిమజ్జన కార్యక్రమం ముగిం చుకొని అందరూ ఇళ్లకు చేరారనీ, మృతులతో పాటు మరో ముగ్గురు ఉన్నట్లు సముద్రం వద్ద ఉన్నట్లు సమాచారం. మృతుడు పురిని నాగరాజు సముద్రంలోకి వెళ్లి మునుగుతూ కొట్టుకుపోవడంతో మరో మృతులు బాలచంద్రరావు తనను కాపాడుకోవడానికి వెళ్లగా ఇద్దరు సముద్రంలోకి కొట్టుకు పోయి తుదిశ్వాస విడిచారు. మిగిలినవారు గ్రామస్తులు సమాచారం తెలియజేయడంతో స్థలానికి చేరుకొని పోలీసులకు సమాచారం అందించారు. ఎస్సై వి.సుధాకర్ హుటా హుటిన సాధన స్థలాన్ని చేరుకొని పరిశీలిం చడం జరిగింది. మృతదేహాలను ఒంగోలు రిమ్స్ హాస్పటల్‌కు పోస్టుమార్టం నిమిత్తం తరలించినట్లు ఎస్సై తెలియజేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేయనున్నట్లు ఆయన తెలియజేశారు. మృతి చెందిన కుటుంబాలకు ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ ఫోన్ ద్వారా పరామర్శించి వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. వారి కుటుంబాలకు అండగా ఉంటానని తెలిపారు. అలాగే వినాయక నిమజ్జన సమయంలో అందరూ జాగ్రత్తలు పాటించాలని తెలియజేశారు.


## నిమ్మతోటలపై రైతులకు అవగాహన



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని ముప్పాళ్ల పాడు కుటాగుండ్ల గ్రామాలలో ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో నిమ్మ తోటలు కొమ్మ కత్తిరింపులు, యాజమాన్య పద్ధతులపై రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. శిక్షణ కార్యక్రమంలో నారాయణ మాట్లాడుతూ ఏదైనా పండ్లతోట సాగు చేయాలనుకునే రైతులు మొట్టమొదటిగా నీరు మట్టి పరీక్షలు కచ్చితంగా చేయించుకోవాలని వాటిలో వచ్చే ఫలితాలను బట్టి పంటలను ఎంచుకోవాలని సూచించారు. నిమ్మ మొక్కల ఎంపికలో తీసుకోవాల్సిన మెళుకువలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కుటాగుండ్ల, ముప్పలపాడు రైతులు, శ్రీనివాస రెడ్డి, నాగరాజు, కాశి పాల్గొన్నారు.

## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న హెచ్ఎం ఐ.అనిత

పలువురి ప్రముఖుల ప్రశంసలు



పంగులూరు, మేజర్‌న్యూస్: మండలంలోని కొండ మంజులూరు జడ్పీ హైస్కూల్లో ప్రధానోపాధ్యాయురాలిగా పనిచేస్తున్న ఐ అనిత జిల్లా కలెక్టర్ చేతుల మీదగా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్నారు. విద్యార్థులకు ఉత్తమ బోధన అందించడం మాత్రమే కాకుండా, ఇతర కళలలో కూడా విద్యార్థులను ప్రోత్సహిస్తూ పలు అవార్డులు సాధించడంతో ఇమ్మడిశెట్టి అనిత జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికయ్యారు. బాపట్లలో జరిగిన అవార్డుల కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జే వెంకట మురళి, ఎంపీ తెన్నేటి కృష్ణ ప్రసాద్, డీఈవో ఎస్ పురుషోత్తం, బాపట్ల శాసనసభ్యులు వేగేసిన నరేంద్ర వర్మలు ప్రధానోపాధ్యాయురాలు అనితని ప్రత్యేకంగా అభినందించి, శాలువాతో సత్కరించి, ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును మెమొంటోను అందజేశారు. పంగులూరు కు చెందిన హెచ్ఎం ఇమ్మడిశెట్టి అనిత కు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు రావడం పట్ల మండలంలోని నాయకులు, ప్రజా ప్రతినిధులు, ఉపాధ్యాయులు, కొండ మంజులూరు పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, పంగులూరు పూర్వ విద్యార్థి సంఘ సభ్యులు, గ్రామస్తులు హెచ్ఎం అనిత కు అభినందనలు తెలిపారు.



## రాష్ట్ర వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ అంజమ్మకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే మద్దులూరి

చీరాల రూరల్, మేజర్‌న్యూస్: రాష్ట్ర వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమితులైన చీరాల నియోజకవర్గం వేటపాలెంకు చెందిన మల్లెం అంజమ్మ శాసనసభ్యులు మాలకొండయ్యను మర్యాదపూర్వం కలిశారు. ఈ సందర్భంగా నూతన డైరెక్టర్ అంజమ్మకు ఎమ్మెల్యే మాలకొండయ్యతో పాటు పలువురు నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు. వడ్డెర సామాజికవర్గ సంక్షేమానికి, పార్టీ బలోపేతానికి తన శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని నూతన డైరెక్టర్ అంజమ్మ వెల్లడించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కౌతువరపు జనార్ధన్, వల్లపు వేణు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## వినాయకుని లడ్డు రూ.2.11లక్షలతో టౌన్ రికార్డ్

చీమకుర్తి, మేజర్‌న్యూస్: వినాయక చవితి నవరాత్రుల సందర్భంగా పూజలందుకుంటున్న వినాయకుని లడ్డును వేలంపాటలో దక్కించుకునేందుకు పట్టణంలో చాలామంది భక్తులు పోటీలు పడ్డారు. గణపతి వద్ద పెట్టిన లడ్డును సొంతమైతే వారి వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయని, ఆర్థికంగా కలిసి వస్తుందని ప్రతి ఒక్కరూ నమ్ముతారు. ఈ నమ్మకంతోనే వినాయకుని లడ్డన్న వేలంపాటలో దక్కించుకునేందుకు పోటీ పడుతున్నారు. ఈక్రమంలోనే బస్టాండ్ సెంటర్లోని ఆర్యవైశ్య కళ్యాణ మండపం ఆవరణలో వాసవి యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద జరిగిన వినాయకుని లడ్డూ వేలం పాటలో భక్తుడు చలువాది జీవన్ రూ. 2 లక్షల 11,116లకు వినాయకుని లడ్డును దక్కించుకొని చీమకుర్తి టౌన్‌లో రికార్డ్ సృష్టించి మొదటి స్థానంలో నిలిచారు. తూర్పు బజార్, ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఏర్పాటుచేసిన వినా యకుని మండపం వద్ద నిర్వహించిన వినాయకుడి లడ్డు వేలం పాటలో 2లక్ష10వేలకు గొల్లపూడి కోటేశ్వర రావు చౌదరి (చిన్నచౌదరి) వినాయకుడి లడ్డును కైవసం చేసుకొని రెండో స్థానంలో నిలిచారు. అనంతరం వినా యకుని నిమర్జన కార్యక్రమాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వినాయక విగ్రహ కమిటీ సభ్యులు, భక్తులు భారీగా హాజరయ్యారు.





సూర్య
www.suryaa.com





## నిమజ్జన వేడుకల్లో ఎమ్మెల్యే

చీరాల, మేజర్‌న్యూస్: పట్టణంలోని 24వ వార్డు దండుబాట తూర్పు కాపు బజార్‌లోని లక్ష్మీ గణపతి నవ రాత్రి మహోత్సవాల్లో భాగంగా చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య పాల్గొని గణపతికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నిమజ్జన కార్యక్రమ ంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. గణపతి కరుణా కటాక్షాలతో వర్షాలు సంవృద్ధిగా కురిసి రైతులు, ప్రజలందరూ సుఖి క్షంగా, సంతోషంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. వినాయక చవితి ఉత్సవాలు, నిమజ్జన కార్యక్రమాలను భక్తి శ్రద్దలతో, శాంతి యుతంగా, జాగ్రత్తగా నిర్వహించాలని ఎమ్మెల్యే యువతను కోరారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



## గణేష్ ఉత్సవాల్లో ఎమ్మెల్యే వేగేశన

బాపట్ల, మేజర్‌న్యూస్: పట్టణంలోని చీల్ రోడ్డులో పెద్ది సుబ్రహ్మణ్యం అండ్ బ్రదర్స్ వారి ఆధ్వర్యంలో 21వ గణేష్ నవరాత్రి మహోత్సవం సందర్భంగా ఏర్పాటుచేసిన పందిరి వద్ద శనివారం అన్నదాన కార్యక్రమం నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. విచ్చేసిన ఎమ్మెల్యే చేతులమీదగా భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో కూటమి నాయకులు కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## మండల టిడిపి అధ్యక్షుడుగా బొబ్బూరి రమేష్

**పట్టణ టిడిపి అధ్యక్షుడుగా బత్తులవెంకటాద్రి**





సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: సిఎస్ పురం మండల టిడిపి అధ్యక్షుడుగా బొబ్బూరిరమేష్, పట్టణ అధ్యక్షుడుగా బత్తులవెంకటాద్రిని నియమిస్తూ శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసిం హారెడ్డి ప్రకటించారు. సిఎస్ పురం మండలంలో టిడిపి నాయకునిగా గతంలో మండల పరిషత్ ఉపాధ్యక్ష పదవి చేపట్టి మండలంలో కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ ఇటీవల ఎన్నికల్లో టిడిపి విజయంలో ముఖ్యపాత్ర పోషించిన బొబ్బూరిరమేష్ ను మండల టిడిపి అధ్యక్షుడు నియమించడం అదేవిధంగా పట్టణ అధ్యక్షుడుగా మాజీసొసైటీ చైర్మన్ బత్తులవెంకటాద్రిని ప్రకటించడం పట్ల పలువురు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మండల టిడిపి అధ్యక్షుడు బొబ్బూరిరమేష్ మాట్లాడుతూ ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి తనపై నమ్మకంతో అధ్యక్షపదవి ఇచ్చినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలువుతున్నట్లు అదేవిధంగా మండల టీడీపీ మాజీ అధ్యక్షుడు డాక్టర్ బొమ్మనబోయిన వెంగయ్య, నాయకుల సలహాలు సూచనలతో కార్యకర్తలకు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని మండలంలో టిడిపిని మరింత అభివృద్ధి చేస్తానని బొబ్బూరిరమేష్ అన్నారు. ఈ సందర్భంగా తమ నియామకానికి సహకరించిన మండల టిడిపి నాయకులు, పట్టణ టిడిపి నాయకులు, అభిమానులు ప్రతిఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతున్నట్లు బొబ్బూరి రమేష్, బత్తుల వెంకటాద్రి అన్నారు.

# అందరికీ ఆరోగ్యం, సంక్షేమమే కూటమి లక్ష్యం

**❑ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ**



దర్శి, మేజర్‌న్యూస్: వైసిపి నాయకులుకు ఒంటినిండా విద్వేష మేనని, నరనరానా విషమేనని, అణువనువు అహంకారంతో ప్రభుత్వంపై విష ప్రచా రాలు చేస్తున్నారని దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. ప్రజారోగ్యానికి ప్రాధాన్యతనిస్తూ ముఖ్యమంత్రి ప్రకటించిన ఉచిత ఆరోగ్యబీమాను అశ్రద్ధ చేయడంపై వైసీపీ అనుకూల మీడియా సిగ్గుపడాలన్నారు. మానసిక, విపరీత పోకడలతో బాధపడుతూ ప్రభుత్వంపై విషం చిమ్ముతున్న వైసీపీ నేతలు ఉచిత ఆరోగ్య బీమాతో తమ జబ్బులు నయం చేసుకోవచ్చు అని గొట్టిపాటి లక్ష్మీ కోరారు. 5 కోట్ల ప్రజల ఆరోగ్యరక్షణే ధ్యేయంగా ముఖ్యమంత్రి ప్రకటించిన ఉచిత ఆరోగ్య బీమా నిర్ణయంపై దేశవ్యాప్తంగా హర్షాతిరేకాలు వ్యక్తమవతు న్నాయని మంచి ఆలోచనతో అందరికీ ఆరోగ్యం.. అందరికీ సంక్షేమం.. అంతిమంగా రాష్ట్రాభివృద్ధే తమ ధ్యేయమని కూటమిప్రభుత్వం తెలియ చేసిందన్నారు. తన రాష్ట్ర ప్రజలఆరోగ్య భద్రతకు అత్యధిక ప్రాధాన్యతనిస్తూ మంచి నిర్ణయం వెలువరిం చిన ఏకైక నాయకుడిగా చంద్రబాబు నిలిచారని అన్నారు. ఏపీ ప్రభుత్వ ఉచిత ఆరోగ్య బీమా అమలుపై క్షేత్రస్థాయిలో అధ్య యనం చేసి, తమ రాష్ట్రాల్లోనూ అమలు చేయాలన్న ఆలోచనలో అనేక రాష్ట్రాలున్నాయన్నారు. మానసిక, విపరీత పోకడలతో బాధపడుతూ, నిత్యం ప్రజా ప్రభుత్వంపై విషం చిమ్ము తున్న వైసీపీనేతలు కూడా ఉచిత వైద్యసేవలతో తమ రుగ్మతలు నయం చేసుకోవ చ్చుఅన్నారు. ప్రభుత్వ పథ కాల్లోని చిరు లోపాలను భూతద్దంలో చూపే వైసీపీ అను కూల మీడియా ఉచిత ఆరోగ్య బీమా పథకం విశిష్టతను, దాని వల్ల ప్రజలకు కలిగే ప్రయోజనాలను గుర్తించక పోవడం సిగ్గుచేటు.' అని డాక్టర్ డాక్టర్ లక్ష్మీ ఒక ప్రకటనలో తెలిపారు.

## అంకితభావంతో పనిచేసి ప్రభుత్వానికి మంచి పేరు తేవాలి




దర్శి, మేజర్‌న్యూస్: అంకితభావంతో పనిచేసి ప్రభుత్వానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి మంచి పేరు తేవాలని దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ అన్నారు. ఏపి నాటక అకాడమీ కార్పొరేషన్ డైరెక్టర్‌గా తాళ్లూరు మండల మాజీ టిడిపి అధ్యక్షులు బొమ్మిరెడ్డి ఓబుల్ రెడ్డిని నియమించినందుకు శనివారం డాక్టర్ లక్ష్మీ నివాసం వద్ద దర్శి టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీకి, టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్‌కి, టిడిపి సీనియర్ నాయకులు కడియాల రమేష్‌కి శాలువాలు, పూలమాలతో సత్కారించి కృతజ్ఞతలను బొమ్మిరెడ్డి ఓబుల్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో తాళ్లూరు ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు, మండల టిడిపి అధ్యక్షులు మేడగం వెంకటేశ్వర రెడ్డి, మండలంలోని వివిధ హోదాల్లో ఉన్న టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## శాస్త్రోక్తంగా సుదర్శన యాగం



చిన్నగంజాం, మేజర్‌న్యూస్: మండలంలో పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సహాయ సహకారాలతో శ్రీ అన్నపూర్ణ థియేటర్ పక్కన వందల సంవత్సరాల చరిత్ర గల శ్రీ సీతారామల పునర్ నిర్మాణం సందర్భంగా శనివారం ఒంగోలు వాస్తవ్యులు త్రినాధ్ చక్రవర్తి అయ్యవార్లు దివ్య ఉపదేశాలతో ఆలయ ధర్మకర్త మొటమర్రి రామసుబ్బారావు, అభివృద్ధి కమిటీ ప్రెసిడెంట్ వలివేటి రామానుజం ఆధ్వర్యంలో సుదర్శన యాగంన్ని భక్తి శ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. సుదర్శన యాగం సందర్భంగా ఉదయం 8 గంటల నుండే పుణ్యాహవాచనం నిర్వహించి అగ్ని ప్రతిష్ఠ గావిం చారు. అనంతరం శ్రీ సీతారాముడిని కొలుస్తూ హవనం, ఆహుతులు జరిపారు. ఈ సందర్భంగా త్రినాధ్ చక్రవర్తి అయ్యవార్లు ఆలయ కమిటీచే అతి త్వరలో శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించి నూతన దేవాలయం నిర్మించుకొని ప్రతిష్టా కార్యక్రమం నిర్వహించేలా సంకల్పం చేయించారు. కార్యక్రమం అనంతరం భక్తుల కు అన్నప్రసాదము అందించారు. యాగం సందర్భంగా అధిక సంఖ్యలో మహిళలు,భక్తులు హాజరైయ్యారు. ఈ కార్యక్రమంలో తెదేపా మండల అధ్యక్షుడు పోద వీరయ్య, కొండ్రగుంట శ్రీహరిబాబు, నక్కల వీరరాఘవులు, సందు శ్రీనివాసరావు, తుమ్మలపెంట జయరావు, తొగరు దుర్గ, భక్తులు పాల్గొన్నారు.

## దర్శిలో వేస్ట్ పిక్కర్ల నమోదు పారంభం



దర్శి, మేజర్‌న్యూస్: మున్సిపాలిటి ఆధ్వ ర్యంలో దళిత బహుజన రిసోర్స్ సెంటర్ భాగస్వామ్యంతో చెత్త కాగితాలు ప్లాస్టిక్ డబ్బాలు సేకరించి జీవనం సాగించే కార్మి కుల నమోదు కార్యక్రమం శనివారం దర్శి పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయం నందు నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ కమిషనర్ వై.మహేశ్వరరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేషనల్ యాక్షన్ ఫర్ మేకనైజ్డ్ శానిటేషన్ ఎకో సిస్టం (నమస్తే) పథకం లో భాగంగా నేడు వేస్ట్ పిక్కర్ల నమోదు ప్రక్రియ చేపట్టడం జరిగిందని అన్నారు. ఈ పథకం ప్లాస్టిక్ వ్యర్ధాలను ఏరుకునేవారు, జుట్టు సేకరించేవారికి అనధికార పారి శుధ్య కార్మికులకు, వృత్తిపరమైన గుర్తింపు కార్డులు, సామాజిక భద్రత, ఆర్థిక అభివృద్ధి, ఆరోగ్య ప్రయో జనాలు, కల్పించుటకు తోడ్పడుతుందని, వృత్తికి ఉప యోగపడే పి.పి.ఈ కిట్‌లు ఈ పథకం ద్వారా నమోదు చేసుకున్న వారికి అందజేయడం జరుగుతుందన్నారు. దళిత బహుజన రిసోర్స్ సెంటర్ రాష్ట్ర కో-ఆర్డినేటర్ ఎం.హేమలత మాట్లాడుతూ ఆధార్‌లో లేని వేస్ట్ పిక్కర్లను గుర్తించి వారికి ఆధార్ కార్డులు తీయించడం జరుగుతుందని, జీరో బ్యాంక్ అకౌంట్‌లో ఈ శ్రమ కార్డులు ఆయుష్మాన్ భారత్ కార్డులు ప్రతి ఒక్కరికి అదే విధంగా చూడడం ఈ పథకం లక్ష్యం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ షేక్ సుభాని, దళిత సేవా ప్రేమ్ కుమార్, సంఘ సేవకులు రత్నం, పోస్టల్ సిబ్బంది పులిమి బాలకృష్ణ, అవర్ణ, మున్సిపల్ సిబ్బంది, వివిధ సచివాలయ సానిటరీ కార్యదర్శిలు, డిబిఆర్‌సి ప్రతినిధులు, పాల్గొన్నారు.



## నూతన చైర్మన్ దుర్గాప్రసాద్‌కు ఎమ్మెల్యే వేగేశన శుభాకాంక్షలు

బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: రాష్ట్ర బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమితులైన తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రముఖ పురోహితులు చివుకుల దుర్గాప్రసాద్ శాస్త్రి శనివారం బాపట్ల నియోజకవర్గనరేంద్ర వర్మ రాజును మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే నూతన చైర్మన్ చివుకుల దుర్గాప్రసాద్ శాస్త్రిని సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## వైభవంగా గణనాథుడి నిమజ్జనం

అద్దంకి, మేజర్‌న్యూస్: 11 రోజులు పూజలు అందుకున్న గణనాథుడి శోభాయాత్ర శనివారం వైభవోపేతంగా జరిగింది. నాగులపాడు గొట్టిపాటియూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణేష్ నిమజ్జనం నేపథ్యంలో మధ్యాహ్నం నుంచి గ్రామంలో సందడి నెలకొంది. తెదేపా నేత కరి పరమేష్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ కార్యక్రమానికి గ్రామస్తులతో పాటు చుట్టు ప్రక్కల గ్రామాలు, పట్టణం నుంచి భారీగా తరలి వచ్చారు. అద్దంకి పట్టణంలోని రామ నగర్ వద్దకు ప్రవేశించిన శోభాయాత్ర నామ్ రహదారి పొడవునా విద్యుద్దీపాలతో అలరించారు. డీజే సౌండ్ల మధ్య యువత కేరింతలు కొట్టారు. కేరళ నృత్యాలు, మహిళలు ధరించిన సీతాకోకచిలుక వేషధారణ ఆకట్టుకున్నాయి. శోభాయాత్ర ముందు బాగాన ఎన్టీఆర్ విగ్రహం, ఆ తర్వాత మంత్రులు నారా లోకేష్, గొట్టిపాటి రవికుమార్, ఎన్టీఆర్, బాలకృష్ణ చిత్రపటాలు, విష్ణుమూర్తి, లక్ష్మీదేవి, వినాయక విగ్రహాలు ఉన్నాయి. ప్రత్యేకంగా



అలంకరించిన వాహనంపై విఘ్నేశ్వరుడిని ఉంచి వాహనం ముందు బాగాన శివలింగాకారంతో శోభాయాత్ర అంగరంగ వైభవంగా సాగింది.రామ్ నగర్ నుంచి బంగ్లారోడ్డు, పాతబస్టాండ్, ఆర్టీసీ బస్టాండ్, భవానీకూడలి మీదుగా గుండ్లకమ్మ వరకు సాగింది.




# ప్రజల సమస్యలపై కృషి చేయాలి



### మండల సర్వసభ్య సమావేశంలో ఎంపిపి గంగసాని లక్ష్మి

పామూరు, మేజర్‌న్యూస్: ప్రతీ సమస్యపై కచ్చితమైన దృష్టి పెట్టి పరిష్కారానికి కృషి చేయాలని ఎంపీపీ గంగసాని లక్ష్మి అన్నారు. శనివారం పట్టణంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీపీ గంగసాని లక్ష్మి మాట్లాడుతూ గ్రామాలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు అధికారులు కృషి చేయాలని కోరారు. తాహసిల్దార్ ఆర్.వాసుదేవరావు మాట్లాడుతూ సుమోటో క్యాస్ట్ వెరిఫికేషన్ జరుగుతుందన్నారు. పదహారువేల సుమోటో అప్లికేషన్లు వచ్చాయని ఒక్కసారి క్యాస్ట్ సర్టిఫికెట్ తీసుకుంటే ఎప్పటికీ ఉపయోగపడుతుందన్నారు. క్యాస్ట్ వెరిఫికేషన్ జరుగుతుందని ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. గతంలో రీ సర్వేలో గ్రామాల మ్యాప్ మారిపోయాయి అని దాది రెడ్డిపల్లిలో రీ సర్వేలో వాగులు వంకల్లో పొలాలు కలిశాయని అలా జరగకుండా ఉండేందుకు ప్రస్తుతం జరుగుతున్న రీ సర్వేకు ప్రతి ఒక్కరు సహకరించి సర్వే నిర్వహించుకోవాలన్నారు. సింగిల్ విండో అధ్యక్షుడు ఉప్పలపాటి హరిబాబు మాట్లాడుతూ మార్క్ పెడ్ ద్వారా రైతులకు త్వరలో యూరియా సరఫరా చేయడం జరుగుతుందన్నారు. యూరియా లేదు అనే మాట లేకుండా చేసేందుకు కృషి చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వి.బ్రహ్మయ్య, మండలంలోని పలు శాఖలకు చెందిన అధికారులు, సర్పంచులు ఎంపీటీసీలు పాల్గొన్నారు.

# ఉత్తమపౌరులుగా తీర్చిదిద్దుటంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం





కొనకనమిట్ల మేజర్ న్యూస్: విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్ది దిశ నిర్దేశం చేసే వారే ఉపాధ్యాయులని వారి పాత్ర ఎంతో గొప్పదని కొనకనమిట్ల స్కూల్ కాంప్లెక్స్ సెక్రటరీ పోలు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం స్థానిక ఏఏ ప్రాథమిక పాఠశాలలో గురుపూజోత్సవాన్ని పురస్కరించుకొని ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుడిగా, రాష్ట్రపతిగా సర్వేపల్లి రాధాకృష్ణన్ దేశానికి సేవలు అందించారని, ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని సూచించారు. ఈ సభకు అధ్యక్షత వహించిన ప్రధానోపాధ్యాయులు గాయం కాశిరెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రుల సహకారంతో పాఠశాల విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నామని అన్నారు. గురుపూజోత్సవం ప్రాధాన్యత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీలత, శ్రీనివాసరావు, ఎం.రఘు, ఏఎన్ఎం, పాత్రికేయులు పీవీ కొండయ్య, అంగన్వాడీ కార్యకర్తలు విజయ కుమారి, సునీత, రాణి, ఆశలు, ఆయాలు, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు. అనంతరం హెచ్ఎం గాయం కాశిరెడ్డి, పోలు శ్రీనివాస్ రెడ్డి, సి.శ్రీలత, శ్రీనివాసరావు, ఎం రఘు, సి హెచ్ శాంతకుమారి లకు శాలువలు కప్పి, పూలమాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం మిఠాయిలు పంపిణీ చేశారు.

# పోరాట ఫలితంగా అనేక జీవోలు: ఎలిజిబెత్ రేఖ



చీరాల, మేజర్‌న్యూస్: ఏపీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు వేటపాలెం ప్రాజెక్టు మహాసభ చీరాల ఎన్జీవో హెూం నందు జరిగినది. ఈ ప్రాజెక్టు మహాసభకి ప్రాజెక్టు అధ్యక్షురాలు పి.ప్రమీల అధ్యక్షత వహించి నడిపారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఏపీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.రేఖ ఎలిజిబెత్ మాట్లాడుతూ మన సంఘం పోరాట ఫలితంగా అనేక జీవోలు సాధించుకున్నామన్నారు. గ్రాడ్యుటీ కానీ 62 సంవత్సరాల వయస్సు పెంపుదల, చనిపోయిన వారికి మట్టి ఖర్చులు గాని హెల్పర్స్ ప్రమోషన్ విషయంలో వయసు పెంపుదల్లో గాని సాధించుకున్నాం అయితే 42 రోజులు సమ్మె సందర్భంగా వేతనాలు సమస్య అనేది పెండింగ్లో ఉంది వేతనాలు పెంపుదల కోసం పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు గౌరవాధ్యక్షుడు ఏం.వసంతరావు మాట్లాడుతూ ఐసిడిఎస్ ప్రైవేటీకరణకి ప్రమాదం పొంచి ఉంది ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరాడాలని చెప్పారు. కనీస వేతనం 26 వేల రూపాయలు సాధించేవరకు పోరాడాలన్నారు. సిఐటియు అధ్యక్షుడు ఎన్ బాబురావు మాట్లాడుతూ మాట్లాడుతూ కేంద్ర కార్మిక వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ ఉద్యమాలకు కార్మిక వర్గం మొత్తాన్ని ఐక్యం చేయాలన్నారు. ఈ సందర్భంగా నూతన ప్రాజెక్టు కమిటీని ఎన్నుకోవడం జరిగింది అధ్యక్షురాలుగా ప్రమీల, ప్రధాన కార్యదర్శిగా ఏ.బ్యూలా, కోశాధికారిగా శిరీష 25 మందితో కమిటీ ఏర్పడింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ నాయకురాలు జి.సుజీవన జ్యోతి, నిర్మల, సులోచన, గంట పద్మ తదితరులు పాల్గొన్నారు.

## గుర్తుతెలియని వాహనం తగిలి గేదెలు మృతి




సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని కోవిలంపాడు కంభంపాడు 167బి జాతీయరహదారి మీద శనివారం తెల్లవారుజామున గుర్తుతెలియని వాహనం ఢీకొని 8 గేదెలు మృతిచెందిన సంఘటన జరిగినది. వివరాలకు కంభంపాడు గ్రామానికి సమీపంలో ఆర్.కె.పల్లె అడ్డరోడ్డు దగ్గర శనివారం తెల్లవారుజామున 8గేదెలు దూడలు జాతీయ రహదారిపై గుర్తితెలియని వాహనం ఢీకొనగా రహదారిపై చెల్లాచెదురుగా మూగజీవాలు పడిఉండటం పలువురిని విస్మయానికి గురిచేసింది. సంఘటనలో దెబ్బలు తగిలి రహదారిపై పడిఉన్న గేదె గురించి 1962డయల్ చేసి సమాచారం ఇవ్వగా వెంటనే సంచార పశువైద్యశాల వాహనం డాక్టర్ నరేంద్ర, సిబ్బంది ఆదినారాయణ గేదెకు చికిత్స చేశారు. తరచూ జాతీయ రహదారిపై గేదెలు ఇష్టారాజ్యంగా వదిలివేస్తుండం ప్రవ్రాదాలు జరుగుతున్నాయని అధికారులు తగిన చర్యలు తీసుకుని పశుపోషకులకు అవగాహన కల్పించాలని పలువురు కోరుతున్నారు.

## ఘన వ్యర్థాల నిర్వహణ వ్యవస్థను బలోపేతం చేయాలి

### ఇంచార్జ్ జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వరరావు



చీమకుర్తి, మేజర్‌న్యూస్: ఘన వ్యర్థాల నిర్వహణ వ్యవస్థను బలేపేతం చేయాలని ఇంచార్జ్ జిల్లాపంచాయతీ వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. గౌరవ కమిషనర్ పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి వారి ఆదేశాల మేరకు శనివారం చీమకుర్తి మండలంలోని ఆర్.ఎల్. పురం సుప్రీం ఎల్టిసిలో ఘన వ్యర్థాల నిర్వహణపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్స్ చక్రధర్, రాఘవ ఘన వ్యర్థాల నిర్వహణపై శిక్షణ ఇవ్వడం జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన ఇంచార్జ్ జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వరరరావు మాట్లాడుతూ ఘన వ్యర్థాల నిర్వహణ వ్యవస్థను బలోపేతం చేయడం గృహస్థాయిలో తడి-పొడి చెత్త వేరు చేయడంపై ప్రజల్లో అవగాహన కల్పించడం, ప్రతి సిఆర్పీ కు కేటాయించిన 1000 కుటుంబాల్లో 100% అవగాహన కల్పించడం, వ్యర్థాలను విడదీయు అలవాటు అన్ని కుటుంబాల్లో పెంపొందించడం, చెత్త రహిత గ్రామాల సాధన, వర్మి కంపోస్ట్ తయారీకి అనుకూల వాతావరణం సృష్టించడం వంటి అంశాలను ప్రత్యేకంగా సూచించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో అజిత, పంచాయతీ కార్యదర్శి జి. నరేంద్ర, డి పి ఆర్ సి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా నాట్యమండలి జిల్లాస్థాయి శిక్షణ ప్రారంభం



చీమకుర్తి, మేజర్‌న్యూస్: చీమకుర్తిలో ప్రజానాట్యమండలి జిల్లా స్థాయి శిక్షణ శిబిరంను శనివారం ప్రజానాట్యమండలి జిల్లా సీనియర్ గాయకులు ఉబ్బా కోటేశ్వరరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి పొత్తూరి సురేష్ మాట్లాడుతూ కళ ప్రజల కోసం కళ ప్రగతి కోసం అనే నినాదంతో గరికపాటి రాజారావు లాంటి మహనీయుల స్ఫూర్తితో ప్రజానాట్యమండలి నిరంతరం ప్రజల్లో ఉంటూ ప్రజల చైతన్య పరుస్తూ దేశభక్తి అభ్యుదయ మతసామరస్య గీతాలు ఆలపిస్తూ డప్పుల దరువులు నృత్య రూపకాలు అంతరించిపోతున్న జానపద కళలను కాపాడుకోవాలని పనిచేస్తుంది. ఈ కృషిని మరింత పెంపొందించడం కొరకు జిల్లాలో ఉన్న కళాకారులందరిని సమీకరించి 6,7,8 తేదీలలో చీమకుర్తిలో జిల్లా శిక్షణ శిబిరం నిర్వహించుకుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్య మండల జిల్లా కళాకారులు పాల్గొన్నారు

## ఉత్తమ అధ్యాపక పురస్కారం అందుకున్న లాల్ అహ్మద్



పొదిలి, మేజర్‌న్యూస్: లాల్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు ఎం ఏ ఆకీబ్ అహ్మద్ సోదరుడు ప్రొఫెసర్ లాల్ అహ్మద్ రాష్ట్ర ఉత్తమ అధ్యాపక పురస్కారం అందుకున్నారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా ఆయన ఉత్తమ అధ్యాపక పురస్కారం అందుకున్నారు. ఉత్తమ అధ్యాపక పురస్కారం అందుకున్న లాల్ అహ్మద్ ను పలువురు అభినందించారు.

## బాపట్లలో 20 నిమిషాలు నిలిచిన శబరి ఎక్స్‌ప్రెస్



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల రైల్వే స్టేషన్‌లో శనివారం రాత్రి సాంకేతిక లోపంతో 20 నిముషాలు పాటు శబరి ఎక్స్‌ప్రెస్ నిలిచిపోయింది. బాపట్ల రైల్వేస్టేషన్ సమీపానికి చేరుకోగానే ఒక్కసారిగా నిలిచిపోవడంతో ఏమైందో అర్థం కాక ప్రయాణికులు ఆందోళన చెందారు. 20 నిమిషాల అనంతరం రైలు ముందుకు కదిలింది.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల



## 'పేస్‌లో సాంకేతిక వర్క్‌షాప్

టంగుటూరు, మేజర్‌న్యూస్: వల్లూరు సమీపంలోని పేస్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్‌లో ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో ఒక ప్రత్యేక సాంకేతిక వర్క్‌షాప్ ఘనంగా నిర్వహించారు. ఈ వర్క్‌షాప్‌లో ప్రముఖ శాస్త్రవేత్త డాక్టర్ పి. అనిల్‌కుమార్, సైంటిస్ట్ 'జీ' డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్, ప్రధాన వనరుల వ్యక్తిగా పాల్గొన్నారు. తన ప్రసంగంలో డాక్టర్ పి. అనిల్‌కుమార్ రక్షణ రంగంలో జరుగుతున్న ఆధునిక పరిశోధనలు, కొత్త సాంకేతిక పరిజ్ఞానాలు, మరియు శాస్త్ర సాంకేతిక రంగంలో భారతదేశం సాధిస్తున్న విజయాలను వివరించారు. విద్యార్థులు భవిష్యత్తులో తాము చేపట్టవలసిన పరిశోధన, ప్రాజెక్టులు, నూతన ఆవిష్కరణల్లో ఉన్న అవకాశాలను స్పష్టంగా అవగాహన చేసుకోవాలని ఆయన సూచించారు. విద్యార్థులు, అధ్యాపకులు ఈ వర్క్‌షాప్‌లో చురుకుగా పాల్గొని, శాస్త్రవేత్తతో ప్రశ్నలు-సమాధానాల రూపంలో విలువైన జ్ఞానాన్ని పొందారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు పరిశోధనా దృక్పథం పెంపొందించుకోవ డానికి మంచి అవకాశం లభించింది. ఈ వర్క్‌షాప్ విజయవంతంగా నిర్వహణలో కళాశాల సెక్రటరీ, కారస్పాండెంట్ డాక్టర్ మద్దిశెట్టి శ్రీధర్, ప్రిన్సిపాల్ డాక్టర్ జి.వి.కె. మూర్తి, డీన్ అకాడెమిక్స్ డాక్టర్ సి.వి. సుబ్బారావు, డీన్ ఆఫ్ స్టూడెంట్ అఫ్హైర్స్ డాక్టర్ ఆర్.వీరాంజనేయులు, విభాగాధిపతి బి. నాగరాజు, కోఆర్డినేటర్ బి. విజయ్ చంద్ర కీలక పాత్ర పోషించారు.

## పిఆర్‌సి కమిటీని వెంటనే నియమించాలి

### ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు కిరణ్ కుమార్‌రెడ్డి



ఒంగోలు, మేజర్‌న్యూస్ : పిఆర్‌సి కమిటీని వెంటనే నియమించాలని ఏపి ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు చిన్నపరెడ్డి కిరణ్ కుమార్‌రెడ్డి డిమాండ్ చేశారు. నగరంలోని సర్వశిక్షాభియాన్ కార్యాలయంలో 'టీ తాగుతూ మాట్లాడుకుందాం' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కిరణ్ కుమార్‌రెడ్డి మాట్లాడుతూ ఉద్యోగులకు సంబంధించి వెంటనే పిఆర్‌సి కమిటీని ఏర్పాటు చేసి వెంటనే పిఆర్‌సి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులకు రావాల్సిన డిఏలు వెంటనే మంజూరు చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎస్ఏ సూపరిండెంట్ పి. వెంకటేశ్వర్లు, గౌరి, హరికృష్ణ, చైతన్య, రవి, మరియు టౌన్ అధ్యక్షుడు ఎం. శ్రీనివాసులు, ఒంగోలు తాలూకా అధ్యక్షుడు సురేష్, సచివాలయ ఉద్యోగులు సంఘం నాయకులు ప్రభాకర్, ఏసురత్నం, రంగారెడ్డి,శివశంకర్, గిరి శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ జయలక్ష్మి భౌతికకాయానికి వైసిపి నేతలు ఘన నివాళి



బల్లికురవ, మేజర్‌న్యూస్: మండలంలోని వైదన గ్రామ సర్పంచ్ మేడా జయలక్ష్మి అనారోగ్యం మృతి చెందారు. శనివారం అద్దంకి నియోజకవర్గ వైఎస్ఆర్‌సీపీ ఇంచార్జ్ పానెం చిన్న హనిమి రెడ్డి సోదరులు, వైఎస్ఆర్‌సీపీ నాయకులు నరసింహా రెడ్డి, శ్రీనివాస రెడ్డి ఆమె భౌతికకాయానికి నివాళులు అర్పించిన అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వీరి వెంట బల్లికురవ మండల వైఎస్ఆర్‌సీపీ కన్వీనర్, స్థానిక నాయకులు ఉన్నారు.

## పట్టణ టీడిపి అధ్యక్షునిగా ఫిరోజ్

### మండల పార్టీ అధ్యక్షునిగా కృష్ణారెడ్డి నియామకం



కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణ టీడిపి అధ్యక్షునిగా షేక్ ఫిరోజ్ నియమితు లయ్యారు. పట్టణ టీడిపి యువత అధ్యక్షునిగా ఉన్న ఫిరోజ్ ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సూచనల మేరకు పట్టణ టీడీపి అధ్యక్షలుగా నియమితులయ్యారు. అలాగే మండల టీడీపి యువత అధ్యక్షునిగా ఉన్న కొండా కృష్ణారెడ్డి మండల టీడీపి అధ్యక్షునిగా నియమిస్తూ టీడిపి జాతీయఅధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రాష్ట్ర పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసులు పిలుపు మేరకు ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. ఈసందర్భంగా పట్టణ యువత అధ్య క్షులు షేక్ ఫిరోజ్, మండల పార్టీ అధ్యక్షులు కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే ఉగ్ర నర సింహారెడ్డి నాయకత్వంలో నాయకులు, కార్య కర్తలకు అందుబాటులో ఉండి తెలుగుదేశం పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని అన్నారు. సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామ న్నారు. తమకు ఈ అవకాశం కల్పించిన ఎమ్మెల్యేకు కృత్జతలు తెలియజేశారు.

## యుపిహెచ్‌సి ఉద్యోగులకు హెచ్ఆర్ పాలసీ అమలు చేయాలి

### అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్స్ ఎంప్లాయిస్ యూనియన్ నూతన కార్యవర్గం ఏకగ్రీవం



ఒంగోలు, మేజర్‌న్యూస్: పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ద్వారా పట్టణ ప్రాంతంలో నివసిస్తున్న పేద, మధ్యతరగతి ప్రజలకు నిరంతరం మెరుగైన వైద్య సేవలందిస్తున్న ఉద్యోగులకు కూటమి ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు ఉద్యోగ భద్రత కల్పించాలని అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్స్ ఎంప్లాయిస్ యూనియన్ డిమాండ్ చేసింది. శనివారం అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్స్ ఎంప్లాయిస్ యూనియన్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో నూతనజిల్లా కమిటిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కాలం సుబ్బా రావు ఎలక్షన్ ఆఫీసర్‌గా ఉన్నారు. ప్రెసిడెంట్ కె.హనుమంతరావు, వర్కింగ్ ప్రెసిండెంట్ ఏ. సుధాకర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆర్.అరుణకుమారి, ట్రెజరర్ షేక్ ఖజావలి, జనరల్ సెక్రటరీ కె.సురేంద్రబాబు, వైస్‌ప్రెసిండెంట్స్ జి.శ్రీని వాసరావు, కె.నిర్మలకుమారి, ఏ.వాసవి,సెక్రటరీస్ పి.సుభాషిణి, జి.రామా రావు, కో-ట్రెజరర్ సిహెచ్.అంజనేయులులను ఏకగ్రీవంగా సభ్యులు ఎన్నుకున్నారు.

## నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

### - మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ రంగారావు



బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: వాహనదారులు నిబంధనలు ఇస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రంగారావు అన్నారు. ఈ సంద ర్భంగా శనివారం పలు వాహ నాలను ఆయన తనిఖీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వాహనదారులు తమ వెంట తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్, రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్, పొల్యూషన్ సర్టిఫికెట్, ఇన్సూరెన్స్ వంటి ముఖ్యమైన పత్రాలను వెంట ఉంచుకోవాలని సూచించారు. సరైన పత్రాలు లేకుండా వాహనం నడిపితే జరిమానా విధించబడుతుందని స్పష్టం చేశారు. అలాగే, పరిమితికి మించి లోడ్ వేయడం, అతి వేగంతో వాహనం నడపడం వంటివి ప్రమాదాలకు కారణమవుతు న్నాయని, అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. వాహనం నడిపే సమయంలో అలసటగా లేదా నిద్ర వస్తున్నట్లు అనిపిస్తే, వాహనాన్ని సురక్షితమైన ప్రదేశంలో ఆపి, చల్లని నీళ్ళతో ముఖం కడుక్కోవాలని ఆయన సూచించారు. ఇది రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గిస్తుందని తెలిపారు. రహదారి భద్రత విషయంలో ప్రజలు మరింత బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## సూపర్ సిక్స్.. సూపర్ హిట్ సభలో రాప్తాడు సత్తా చూపాలి

**మొదటి పేజీ తరువాయి** పని తీరుపై సంతోషంగా ఉన్నారన్నారు. స్వచ్ఛందంగానే ఈ కార్యక్రమాన్ని తరలివచ్చే అవకాశం ఉందని ఇలాంటి సమయంలో నాయకులు చొరవ తీసుకుంటే ఈ సభను విజయవంతం చేయవచ్చన్నారు. స్వర్గీయ పరిటాల రవీంద్ర అందరికీ స్ఫూర్తిదాయకమన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి సునీతమ్మ మంత్రిగా విశేష కృషి చేశారని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంపై ప్రజల్లో విశ్వాసం నమ్మకం ఉందన్నారు. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా అధినాయకుడు ప్రణాళిక అబద్ధంగా రాష్ట్ర అభివృద్ధికి బాటలు వేస్తున్నారని పేర్కొన్నారు. ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ గత రెండేళ్లలో రాష్ట్ర స్థాయి కార్యక్రమాలు జిల్లాలో ఏవీ జరగలేదని.. అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ సభ జరుగుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ దీనిని ప్రతిష్టాత్మకంగా తీసుకోవాల న్నారు. గ్రామాల్లో వార్డుల దగ్గర నుంచి ప్రతి నాయకుడు, కార్యకర్త ఈ సభను విజయవంతం చేసే బాధ్యత తీసుకోవాలన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తోందని ఇందులో సూపర్ సిక్స్ పథకాలను ఏడాదిలోపే అమలు చేశామన్నారు. మరీ ముఖ్యంగా ఇంట్లో ఎంతో మంది పిల్లలు ఉన్నా అందరికీ తల్లికి వందనం కింద 15 వేల రూపాయల సాయం, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, ఉచిత గ్యాస్ సిలిండర్లు, పింఛన్లు పెంపు, అన్నదాత సుఖీభవ వంటి పథకాలపై హర్షం వ్యక్తమవుతోందన్నారు. మహిళలు ఎక్కువగా ప్రభుత్వ పథకాలపై సంతోషంగా ఉన్నారన్నారు. ఎక్కడ ఏ మహిళను పలుకరించినా ఈ పథకాల గురించి మాట్లాడుతున్నారన్నారు. అందుకే రాప్తాడు నియోజకవర్గం నుంచి 50 వేల మందికి తగ్గకుండా జనం తరలివచ్చే అవకాశం ఉందన్నారు. ఇందులో సగం మందికి పైగా మహిళలే ఉంటారన్నారు. సభకు ఎంత మంది వస్తారు. వారి వాహనాలు, భోజన సౌకర్యాలు ఎలా చేయాలన్న అంశం గురించి నాయకులు చర్చించారు. కార్యక్రమానికి సంబంధించి నాయకులు దిశానిర్దేశ్యం చేశారు. ఈ సమావేశంలో రాప్తాడు నియోజకవర్గం కోఆర్డినేషన్ కమిటీ సభ్యులు ఏపి సీడ్స్ కార్పొరేషన్ ఛైర్మన్ మన్నే సుబ్బారెడ్డి, రాప్తాడు అబ్జర్వర్ ఆధోని కృష్ణమ్మ ఇతర కూటమి ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బీచ్ ఫెస్టివల్‌కు ఏర్పాట్లన్నీ పూర్తి చేయాలి

**మొదటి పేజీ తరువాయి** కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ మూడు రోజులు పాటు జరిగే కార్యక్రమాల్లో తెలుగుదనం ఉట్టిపడేలా నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఫ్లడ్‌లైట్ల మధ్య వాలీబాల్, ఖోఖో, బాక్సింగ్, ఫెన్సింగ్ వంటి క్రీడా పోటీలు, సాహసోపేతమైనటువంటి హెలికాప్టర్ల విన్యాసాలు, స్పీడ్ బోట్స్, భారీస్థాయిలో ఆహ్లాదకరమైన వాతావరణంలో పండుగలా నిర్వహిస్తున్నట్లు ఈ కార్యక్రమాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ.4 కోట్ల నిధులను మంజూరు చేసిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మరాజు, చీరాల ఎమ్మెల్యే ఎం.మాలకొండయ్య, ఇన్చార్జి సంయుక్త కలెక్టర్ జి.గంగాధర్‌గౌడ్, జిల్లా పర్యాటక శాఖ అధికారి నాగిరెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ విజయమ్మ, డీఎస్ఓ అమిర్‌బాషా, బాపట్ల చీరాల రెవెన్యూ అధికారులకు గ్లోరియా చంద్రశేఖర్, బాపట్ల చీరాల మున్సిపల్ కమిషనర్లు రఘునాథరెడ్డి, అబ్దుల్ రషీద్, బాపట్ల చీరాల మండల రెవెన్యూ అధికారులు సలీమా, గోపికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## అద్దంకి ఎంపీడీవోకు పదోన్నతి



అద్దంకి, మేజర్‌న్యూస్: అద్దంకి ఎంపీడీవో బి.సింగయ్యకు పదోన్నతి లభించింది. ఆమేరకు రాష్ట్ర ప్రభుత్వ పంచాయతీరాజ్ ప్రిన్సిపల్ సెక్రటరీ శశిభూషణకుమార్ శనివారం ఉత్తర్వులు ఇచ్చారు. గత ఏడాది అక్టోబర్‌లో అద్దంకి ఎంపీడీవోగా బాధ్యతలు చేపట్టిన బి.సింగయ్యకు డ్వామా ఏపీడీగా పదోన్నతి కల్పిస్తూ ప్రకాశం డ్వామా ఏపీడీగా బదిలీ చేశారు.

## ఎస్సీ, ఎస్టీ, బీసీలు హక్కులకై న్యాయ పోరాటం చేయాలి

### దళిత, గిరిజన, బిసి సంఘాల సమాలోచన రాష్ట్ర సదస్సులో నీలం నాగేంద్ర

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఎస్సీ ఎస్టీ, బీసీలు తమ హక్కుల కోసం న్యాయ పోరాటం చేయాలని, సంక్షేమం, అభివృద్ధి, సబ్ ప్లాన్ నిధుల సాధనకు కూటమి ప్రభుత్వంపై ఉద్యమించాలని దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు నీలం నాగేంద్ర రావు పిలువునిచ్చారు. శనివారం విజయవాడ ప్రెస్ క్లబ్లో ఎస్సీ ఎస్టీ బీసీ సంక్షేమ, అభివృద్ధి, రక్షణ, భూమి, విద్య, ఉపాధి చట్టాలపై దళిత, గిరిజన, బి.సి సంఘాల సమాలోచన రాష్ట్రసదస్సు జరిగింది. ఈ సదస్సు సమన్వయకర్త నీలం నాగేంద్రరావు మాట్లాడుతూ దళితులు పోరాడి సాధించుకున్న ఎస్సీ ఎస్టీ రక్షణ చట్టానికి కూటమి ప్రభుత్వం తూట్లు పొడుస్తుందన్నారు. రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీలు కంప్లైంట్ చేస్తే కేసులు కట్టొద్దని ఉన్నత అధికారులకు ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చిందన్నారు. తప్పనిసరి కేసులు కట్టాల్సిన సందర్భంలో బాధిత ఎస్సీ ఎస్టీలపై కూడా కౌంటర్ కేసులు కట్టాలని కూటమి పెద్దలు మార్గ నిర్దేశికత్వం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కొలనుకొండ శివాజీ, ఎమ్మార్పీఎస్ నాయకులు పేరిపోగు వేంకటేశ్వరరావు, గిరిజన నాయకులు అనుమల వంశి తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి మండల అధ్యక్షులుగా కేలం ఇంధ్ర భూపాల్‌రెడ్డి



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండలం టీడీపీ మండల అధ్యక్షులుగా కేలం ఇంధ్ర భూపాల్ రెడ్డి ఎంపికయ్యారు. పార్టీ ఆదేశాల మేరకు ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహా రెడ్డి శనివారం అధ్యక్షులను ఎంపిక చేశారు. మండలంలోని మరపగుట్ల పంచాయతీకి చెందిన ఇంధ్ర భూపాల్ రెడ్డి నియోజకవర్గ పార్టీ రైతు విభాగం అధ్యక్షులుగా గత 6సంవ్సరాల నుండి పని చేస్తూన్నారు. మరపగుంట్ల పంచాయతీలో రెండు సార్లు సర్పంచ్ ఎన్నికల్లో పోటి చేసి స్వల్ప తేడాతో ఓటమి చెందారు. రైతు సమస్యలపై ప్రతిపక్షంలో పోరాడారు. అంతే కాకుండా గత శాసన సభ ఎన్నికలకు ముందు మండలంలో ప్రతి బూత్‌లో కూడా పార్టీ సానుభూతి పరుల ఓట్లు చేర్పులలో కీలక పాత్ర పోసించి మండలంలో మండల మెజారిటీ రావడం లో తన వంతు పాత్ర ఎంతో ఉంది, తనపై ఆనాటి అధికార పార్టీ నాయకులు ఎన్నో అక్రమ కేసులు పెట్టి జైలుకి కూడా పంపినా ఎక్కడ వెనక్కు తగ్గకుండా పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డా ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి గెలుపులో ముందు వరుసలో ఉంటూ పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొని పలు సేవా కార్యక్రమాల్లో ముందు ఉంటున్న ఆయన సేవలు గుర్తించి అధ్యక్షులుగా అవకాశం కల్పించడం జరిగిందని అన్నారు. అతి చిన్న వయసులోనే నా మీద నమ్మకంతో మండల పార్టీ అధ్యక్షుడి పదవి ఇచ్చినందుకు శాసన సభ్యులు డా.ముక్కు ఉగ్ర నర్సింహా రెడ్డికి డీసీఎంస్ చైర్మన్ శ్యామల కాశీరెడ్డి, రాష్ట్ర నాయకులు దొడ్డా వెంకట సుబ్బారెడ్డి, చిలకల క్రిష్ణారెడ్డి, తాజా మాజీ అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకట రెడ్డికి, మండలంలోని పలువురు సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులకు,మాజీ సర్పంచ్‌లు, కార్యకర్తలుకి రుణ పడి ఉంటానని తెలియజేశారు.



## సామూహికంగా పద్మనాభస్వామి వ్రతాలు

కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం వాసవి ఆర్యవైశ్య కల్యాణ మండపంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అనంత పద్మనాభ స్వామి స్వాముహిక వ్రతాలను గ్రామ పూజారులు చేయించారు. ఈ సందర్భంగా పూజారులు మాట్లాడుతూ చవితి చతుర్దశి రోజున అనంత పద్మనాభ స్వామి వ్రతాలు చేయడం ద్వారా ఆయువు ఆరోగ్యాలతో సంతోషంగా ఉంటారన్నారు.ఈ కార్యక్రమంలో తునుగుంట్ల వెంకట సుబ్బారావు, రామ్మోహన్ రావు, లలితబాబు,జగన్,పెద్దబ్బాయి,సత్యనారాయణ, శ్రీనివాసరావు, లక్ష్మణ్, సురేష్,సుబ్బారావు,భరత్ ,మణికంత తదితర దంపతులు పాల్గొన్నారు.



## పేకాట స్థావరాలపై నిఘా

ఉలవపాడు, మేజర్‌న్యూస్: అత్యాధునిక టెక్నాలజీతో డ్రోన్ల సహాయంతో పేకాట స్థావరాలపై నిఘా నిర్వహించినట్లు స్థానిక ఎస్ఐ కె.అంకమ్మ శనివారం తెలిపారు. ఈ సందర్భంగా రామాయ పట్నం రిసార్ట్స్,చాకిచర్ల పరిసర ప్రాంతాల్లో డ్రోన్లు ఉపయోగించి పోలీస్ సిబ్బందితో పరిశీలించారు. పేకాటని ర్వహిస్తున్నా ఆరోపణలు ఉన్నా, పేకాటకు కాపలాగా వ్యవహరించే 5 మందిని తహశీల్దార్ వద్ద హాజరుపరిచి సత్ ప్రవర్తన కోసం బాండు తీసుకోవడం జరిగిందని, ఎవరైనా పేకాటను నిర్వహిస్తుంటే ఏసమయంలో నైనా పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్ఐ కోరారు.

## బాల్య వివాహాలు నిర్మూలించాలి



వేమూరు(భట్టిప్రోలు)మేజర్ న్యూస్: సమాజంలో బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరు బాధ్యతగా కృషి చేయాలని వేమూరు సెక్టార్ ఐసిడిఎస్ సూపర్వైజర్ అమృతవాణి అన్నారు. శనివారం వేమూరు జిల్లా పరిషత్ హై స్కూల్ సూపర్వైజర్ అమృతవాణి ఆధ్వర్యంలో మిషన్ శక్తి సంకల్ప బేటి బచావో బేటి పడావో కార్యక్రమము లో భాగంగా కిశోర బాలికలకు పలు సూచనలు అందించారు.ఈ సమావేశంలో అమృతవాణి మాట్లాడుతూ తల్లిదండ్రులు బాలురు బాలికల తేడా లేకుండా సమానంగా చూడాలన్నారు. అంగన్వాడి కేంద్రాల ద్వారా అందించే ఐరన్ మాత్రలను సద్వినియోగించుకోవాలని అన్నారు.మహిళా శిశు సంక్షేమ శాఖ ఆదేశాల మేరకు సెప్టెంబర్ 2 నుండి 12వ తేదీ వరకు ప్రతి అంగన్వాడీ కేంద్రంలో మిషన్ శక్తి సంకల్ప కార్యక్రమం లో భాగంగా మహిళలకు కిశోర బాలికలకు అవగాహన సదస్సు నిర్వహిస్తున్నారన్నారు.కార్యక్రమంలో కే సంధ్య, అంగన్వాడి కార్యకర్తలు మాధవి,అమల,రెబ్బమ్మ, రాజకుమారి,బాలికలు పాల్గొన్నారు.



## కాశీ విశ్వేశ్వరస్వామి ఆలయ కమిటీ ప్రమాణం

కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలం యాజలి గ్రామంలో శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి వారి దేవాలయ కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో బాపట్ల నియోజకవర్గం ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ పాల్గొని పాలక మండలి చైర్మన్ ఇక్కుర్తి చక్రపాణి, సభ్యులు పంద్రబోయిన నాగేశ్వరమ్మ, దామర్ల జ్యోతి, తలపల పోలమ్మ,మాచవరపు సుబ్బారావు, ఓగేటి ప్రణవమూర్తి,ఏపూరి రమేష్, ఏలూరి నాగేశ్వరరావు, చదలవాడ లక్ష్మీ తిరుపతమ్మ ల చేత ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ, జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాయపాటి అరుణ, బీజేపీ నాయకులు పరిమి సాయిబాబు ,తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.




## సంకల్ప కార్యక్రమంపై అవగాహన

చిన్నగంజాం, మేజర్‌న్యూస్: మండలంలోని కేజీబీవీపీ స్కూల్ నందు కళాశాల ప్రిన్సిపల్ సుమాంజలి ఆధ్వర్యంలో మండల ఐసీడీఎస్ సూపర్వైజర్ సుమలత పర్యవేక్షణలో విద్యార్థినిలకు సంకల్ప కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చిన్నగంజం ప్రాథమిక వైద్యశాల వైద్యురాలు డాక్టర్ సిరివెన్నెల పాల్గొని విద్యార్థులకు రుతుక్రమంపై అవగాహన కల్పించారు. తీసుకోవాల్సిన జాగ్రత్తలను బాలి కలకు వివరించారు. సూపర్వైజర్ సుమలత బాల్యవివా హాలు, పోకో చట్టం, ఆత్మరక్షణ, ఆరోగ్య సంరక్షణపై అవ గాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కేజీవిబి ప్రిన్సిపల్ సుమంజిలి, డాక్టర్ సిరివెన్నెల, ఐసీడీఎస్ సూపర్వైజర్ సుమలత, హెల్త్ సూపర్వైజర్, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా సమన్వయకర్త



అద్దంకి, మేజర్‌న్యూస్: పట్టణంలోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా సమన్వయకర్త డాక్టర్ పి పద్మావతి శనివారం తనిఖీ చేశారు. ఓసీ నుంచి అన్ని విభాగాలను నిశితంగా తనిఖీ చేశారు. ప్రయోగశాలలో గల అత్యాధునిక యంత్రం పని చేయకపోవటాన్ని ప్రశ్నించారు. తక్షణం నిపుణులకు సమాచారం ఇవ్వడం ద్వారా మరమ్మతులు జరిపించుకోవాలన్నారు. సామాజిక ఆరోగ్యకేంద్రం ప్రస్తుతం 30 పడకల నుంచి 50 పడకల స్థాయికి పెంచేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. ఆసుపత్రిలో సాధారణ కాన్పులు, కు ని. శస్త్రచికిత్సలు జరుగుతున్నట్లు కార్యపర్యవేక్షకురాలు డాక్టర్ వాహిలా చౌదరి చెప్పారు. రూ. 40 లక్షల వ్యయంతో ఆసుపత్రి అభివృద్ధికి నిధులు మంజూరు అయ్యాయని, అయితే సంబంధిత గుత్తేదారు ఇంకా పనులు ప్రారంభించలేదని ఆమె అన్నారు. ఆమె వెంట వైద్యులు డాక్టర్ ప్రదీప్తి, డాక్టర్ అనిత, డాక్టర్ తేజస్వీ తదితరులు ఉన్నారు.

## కొమరోలులో యువకుడి ఆత్మహత్య



కొమరోలు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని దద్దవాడ పంచాయతీ గుండ్రెడ్డి పల్లెలో నరసింహులు(24) అనే యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన శనివారం చోటుచేసుకుంది. ఎస్ఐ నాగరాజు తెలిపిన వివరాలు ప్రకారం కుటుంబ సమస్యల కారణంగా దిక్కుతోచని స్థితిలో ఆత్మహత్య చేసుకున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆ మేరకు సంఘటన స్థలానికి చేరి మృతదేహాన్ని పరిశీలించి, పంచనామ నిర్వహించి, పోస్టుమార్టంకు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలియజేశారు.

## బొల్లా నరసింహారావును కలసిన ఏఎంసి ఛైర్మన్



పామూరు, మేజర్‌న్యూస్: టిడిపి పామూరు మండల నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన బొల్లా నరసింహారావును కనిగిరి ఏఎంసీ చైర్మన్ యారవ రమా శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శాలువాలతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. శనివారం పట్టణంలోని శ్రీ మహాలక్ష్మి మిల్క్ డైరీ ఆవరణంలో కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఏఎంసీ చైర్మన్ యారవ రమా శ్రీనివాస్ మాట్లాడుతూ బొల్లా నరసింహారావు నేతృత్వంలో మండలంలో టిడిపి శక్తివంతం అవుతుందన్నారు. కార్యకర్తలకు అండగా నిలిచే సామర్థ్యం ఆయనకు ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పడమర కట్టకిందపల్లి టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు గట్ల కొండారెడ్డి, కావేరి రసూల్ తదితరులు పాల్గొన్నారు.




## బొల్లా నరసింహారావుకు సన్మానం

పామూరు, మేజర్‌న్యూస్: టిడిపి పామూరు మండల నూతన అధ్యక్షుడిగా బొల్లా నరసింహారావు ఎన్నిక కావడం పట్ల టిడిపి మహిళా నాయకులు ఘన సన్మానం చేశారు. శనివారం పట్టణంలోని మహాలక్ష్మి మిల్క్ ప్రోడక్ట్ ఆవరణంలో శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మహిళా నాయకులు మాట్లాడుతూ టిడిపి బలోపేతం కోసం బొల్లా నరసింహారావు కృషి చేస్తారని కార్యకర్తలకు అండగా నిలిచి మండలంలో టిడిపి జెండా ఎగరేలా కృషి చేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మహిళా విభాగం నేతలతో పాటు అనేక మంది కార్యకర్తలు పాల్గొని హర్షధ్వానాలు చేశారు.

## బొబ్బూరికి అభినందనలు తెలిపిన బడేనాయబ్ రసూల్



సీ.ఎస్.పురం, మేజర్ న్యూస్: మండల టిడిపి అధ్యక్షుడుగా బొబ్బూరిరమేష్ భాధ్యతలు చేపట్టిన సందర్భంగా అభినందన శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు అదే విధంగా సిఎస్ పురం పట్టణ టిడిపి అధ్యక్షుడు బత్తులవెంకటాద్రికి శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు మండలంలోని కోవిలంపాడు పంచాయతీ ప్రముఖులు, మండల టిడిపి నాయకులు షేక్ బడేనాయబ్ రసూల్ (చంద్రాపూర్, మహారాష్ట్ర) అన్నారు. ఈ సందర్భంగా బడే నాయబ్ రసూల్ మాట్లాడుతూ కనిగిరి ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి ఆధ్వర్యంలో మండల టిడిపి అధ్యక్షుడు బొబ్బూరిరమేష్ నాయకత్వంలో మండలంలో టిడిపిని మరింత అభివృద్ధి చేసి నాయకులకు, కార్యకర్తల సంక్షేమానికి కృషి చేయాలని బొబ్బూరి రమేష్, బత్తుల వెంకటాద్రిలకు అభినందన శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు బడే నాయబ్ రసూల్ అన్నారు.



## విద్యార్థుల వినోదానికి నోబ్యాగ్ డే: ఎంఇఓ కొండారెడ్డి

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: విద్యార్థులకు మానసిక ఉల్లాసానికి వినోదానికి ప్రభుత్వం ప్రతినెలా మొదటి, మూడవ శనివారం నోబ్యాగ్ డే అమలు చేస్తున్నట్లు ఎంఇఓ ఆర్.కొండారెడ్డి అన్నారు. శనివారం సి.ఎస్.పురం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల అదేవిధంగా వి.ఆర్.నగర్ ప్రాథమిక పాఠశాలను సందర్శించి సృజన శనివారం సందడి కార్యక్రమం విద్యార్థులతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల్లో తప్పనిసరిగా నోబ్యాగ్ డే అమలు చేయాలని అదేవిధంగా విద్యార్థుల్లో నైపుణ్యతను పెంపొందించడానికి విద్యార్థులకు గ్రంథాలయ పుస్తక పఠనం, డ్రాయింగ్, సాంస్కృతిక కార్యక్రమాలు తదితర కార్యక్రమాలపై అవగాహన కల్పించాలని అంతేకాకుండా వివిధశాఖలకు చెందిన సిబ్బందిని ఆహ్వానించి విధులు భాధ్యతలు గురించి వివరించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఎంఇఓ కొం డారెడ్డి, హైస్కూలు హెచ్.యం షేక్ ఖాదరున్నీసా బేగం, సీఆర్పీ సతీష్ తదితరులు ఉన్నారు.

# జగ్జీవన్‌రామ్ సేవలు విలువైనవి


## పులికొండలో జగ్జీవన్‌రామ్ విగ్రహావిష్కరణలో ఎమ్మెల్యే బి.ఎన్.విజయ్‌కుమార్



చీమకుర్తి, మేజర్‌న్యూస్: భారతదేశానికి బాబు జగ్జీవన్ రామ్ అందించిన సేవలు చాలా గొప్పవని ఎమ్మెల్యే బిఎన్.విజయకుమార్ పేర్కొన్నారు. శనివారం చీమకుర్తి మండలంలోని పులికొండ గ్రామ క్రిస్టియన్ పాలెంలో బాబు జాగ్జీవన్‌రామ్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో ఎమ్మెల్యే బి.ఎన్.విజయ్ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఎమ్మెల్యేతో పాటు జాతీయ నాయకులు బొంత యేసుదాసు మాదిగ, రాష్ట్ర నాయుడు భిక్షలు మాదిగ ప్రకాశం జిల్లా ఎంఆర్పిఎస్ అధ్యక్షుడు తోరటి ఆనంద్ మాదిగ ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ మన్నం ప్రసాద్, మండల పార్టీ అధ్యక్షులు గొట్టిపాటి రాఘవరావు, విగ్రహ ప్రధాత రావి బాలకృష్ణ, చీమకుర్తి మండల టీడీపీ నాయకులు, ఎంఆర్‌పిఎస్ చీమకుర్తి మండల అధ్యక్షుడు జడ విజయ కుమార్‌మాదిగ, చీమకుర్తి మండల కార్యదర్శి బట్టిసల్మాన్ మాదిగ, ఎంఆర్‌పిఎస్ సంతనూతపాడు నియోజకవర్గం నాయకులు పాటిబండ్ల జక్రయ్య మాదిగ, వంశీమాదిగ చీమకుర్తి ఎంఎస్‌పి నాయకులు తెల్ల వెంకటేశ్వర్లు మాదిగ, రాజారావు మాదిగ, ప్రకాశం జిల్లా ఎంఈఎఫ్ కార్యదర్శి కోటేశ్వరరావు మాదిగ ఎంఈఎఫ్ రాష్ట్ర నాయుడు జంగ్రాజుపల్లి యాకోబు మాదిగ ఎంఆర్‌పిఎస్ జిల్లా ప్రసిడెంట్ రాజు మాదిగ టీడీపీ రాష్ట్ర ఎస్సి సెల్ సెక్రటరీ అత్యాల యేసేబు ,వర్కింగ్ ప్రెసిడెంట్ కూనంనేని లోకేష్, ముదివర్తి రాధాకృష్ణ మూర్తి (పంతులు), రావిపాటి రాంబాబు,మండల సెక్రటరి ఇస్తర్ల ఏడుకొండలు, గొల్లపూడి సుబ్బారావు, క్లస్టర్ ఇంచార్జి మన్నం శేషయ్య, యువత, మహిళాలు పాల్గొన్నారు.

## బాధ్యతగా విధులు నిర్వర్తించాలి


### 13 మందికి కారుణ్య నియామక పత్రాలను అందజేసిన జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా



ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రభుత్వ సర్వీసులో చేరిన వారు చిత్తశుద్ధితో విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా చెప్పారు. కారుణ్య నియామక కోటాలో ఉద్యోగం పొందిన 13 మందికి శనివారం ఆమె నియామక పత్రాలను ఇచ్చారు. ఆడిట్, రెవెన్యూ, పరిశ్రమలు, రిజిస్ట్రేషన్, కార్మిక శాఖలలో వీరికి ఉద్యోగాలు కల్పించారు. విధుల నిర్వహణలో నైపుణ్యం పెంచుకొని ఉన్నత స్థానానికి చేరుకునేలా పనిచేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి రవికుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## వైసీపీకి షాక్.. టిడిపిలోకి సర్పంచ్

### టిడిపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన బొల్లా నరసింహారావు



పామూరు, మేజర్‌న్యూస్: మండలంలోని తూర్పు కట్టకిందపల్లి గ్రామ పంచాయితీ సర్పంచ్ నీరుకట్టు వేణు, నీరుకట్టు శ్రీనివాసులు వైసీపిని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ఆదేశాల మేరకు పట్టణంలోని మహాలక్ష్మి మిల్క్ డైరీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు బొల్లా నరసింహారావు, కనిగిరి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పాలపర్తి వెంకటేశ్వర్లు సమక్షంలో సత్కరించి పసుపు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ టిడిపి అధ్యక్షుడు దేవిశెట్టి శ్రీనివాసులు, ఆకుల మోహనరావు పాల్గొన్నారు.

## టిడిపి అధ్యక్షుల బాధ్యతలు స్వీకరణ

### పాల్గొన్న ప్రముఖులు, నాయకులు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల టిడిపి అధ్యక్షుడు బొబ్బూరి రమేష్, పట్టణ అధ్యక్షుడు బత్తులవెంకటాద్రి శనివారం స్థానిక మండల టిడిపి కార్యాలయంలో ఇప్పటివరకు మండల టిడిపి అధ్యక్షుడుగా ఉన్న డాక్టర్ బొమ్మనబోయిన వెంగయ్య, కనిగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ యారవ రమాశ్రీనివాస్, ప్రముఖుల సమక్షంలో భాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులతో అర్చకుల వేదమంత్రాల మధ్య బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు బొబ్బూరిరమేష్,బత్తుల వెంకటాద్రిలను బొమ్మన బోయిన వెంగయ్య, యారవ శ్రీనివాస్, గుంటిమడుగు శ్రీనివాసవర్మ,సొసైటీ చైర్మన్ చెరుకుపల్లె వెంకటరెడ్డి, మండల బిజెపి అధ్యక్షుడు ఇండ్ల సత్యం, సర్పంచ్ శ్రీరాంపద్మావతి పలువురు ప్రముఖులు ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తున్న ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి కృషి పట్టుదలతో మండలంలో టిడిపి శ్రేణులను సమన్వయం చేసుకుని స్థానికసంస్థల ఎన్నికల్లో ఘనవిజయం సాధించాలని అధ్యక్షులుగా భాధ్యతలు చేపట్టిన బొబ్బూరి రమేష్, బత్తుల వెంకటాద్రిలకు శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు అన్నారు. ఈ కార్యక్రమంలో మండలానికి చెందిన సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీగా పాల్గొన్నారు.

## క్విస్‌లో అంతర్జాతీయ విశ్వవిద్యాలయంలో ఇంటర్న్ షిప్



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలులోని క్విస్ ఇంజినీరింగ్ కళాశాల తమ విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి శిక్షణ అందిస్తోంది. దానిలో భాగంగా యూకేకి చెందిన ప్రముఖ కార్డిఫ్ యూనివర్సిటీలో విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ అందించనుంది. ఇప్పటికే మొదటి బ్యాచ్‌లో 30 మంది అంతర్జాతీయ స్థాయి సర్టిఫికెట్లు పొందారు. శుక్రవారం రెండో బ్యాచ్ మొదలైంది. ఈ శిక్షణలో భాగంగా 33 మంది విద్యార్థులు ఆన్ లైన్‌లో 45 రోజుల పాటు అడ్వాన్స్ డ్ సాఫ్ట్ వేర్ ఇంజినీరింగ్‌లో ఇంటర్న్ షిప్ చేయనున్నట్లు విద్యాసంస్థల అధినేత డాక్టర్ నిడమానూరి సూర్య కల్యాణ్ చక్రవర్తి, ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ డాక్టర్ నిడమానూరి శ్రీగాయత్రి ఒక ప్రకటనలో తెలిపారు. కార్డిఫ్ యూనివర్శిటికీ చెందిన ప్రొఫెసర్ రాజ్ రామచంద్రన్ విద్యార్థులకు అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యను బోధించనున్నారు. క్విస్ కళాశాలలో శుక్రవారం ఇంటర్న్ షిప్ ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి క్విస్ కళాశాల గవర్నింగ్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ జాఫర్ అలి, డీపీఎస్ ఆర్ డైరెక్టర్ డాక్టర్ బి.వి. సుబ్బారావు, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వై.వి.హనుమంతరావు, డీన్ అకడమిక్స్ డాక్టర్ సత్య మెహర్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. కార్యక్రమాన్ని సీఎస్‌ఈహెచ్ వోడీ డాక్టర్ బుజ్జిబాబు, ఏఐఎమ్ ఎల్‌హెచ్‌వోడీ డాక్టర్ జి. లక్ష్మీ వర ప్రసాద్, ఐటీ హెచ్ వోడీ డాక్టర్ సెంథిల్ పర్యవేక్షించారు.

## నిమజ్జనంలో ఇద్దరు మృతి పట్ల దిగ్భ్రాంతి

### బాధిత కుటుంబాలను ఫోన్‌లో పరామర్శించిన ఎమ్మెల్యే దామచర్ల

### అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా

ఒంగోలు, మేజర్‌న్యూస్: గుండమల సముద్ర తీరంలో వినాయక నిమజ్జనంలో ఇద్దరి తెలుగు దేశం పార్టీ చెందిన భక్తులు మృతి చెందడం పట్ల ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. కొత్తపట్నం మండలం గుండమాల తీరంలో మోటుమాల గ్రామానికి చెందిన నాగరాజు, పాలచందర్ మృతి వినాయకుని నిమజ్జనానికి వెళ్లి ఇద్దరు తెలుగుదేశం పార్టీకి చెందిన భక్తులు మృతి చెందడం బాధాకరమని ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ విచారం వ్యక్తం చేశారు. మృతి వార్త విని దామచర్ల దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలను ఫోన్లో పరామర్శించారు. అండగా వుంటామని, మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వినాయక నిమజ్జనం సమయంలో భక్తులు అందరూ స్వీయ జాగ్రత్తలు పాటించాలని ఎమ్మెల్యే దామచర్ల విజ్ఞప్తి చేశారు.

## సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా ఉద్యమించాలి

### – ట్రంప్ టారీఫ్‌లను నిరసిస్తూ నిరసన




ఒంగోలు, మేజర్‌న్యూస్ : టారీఫ్‌ల పేరుతో ఆర్థిక విధ్వంసం సృష్టిస్తున్న అమెరికా సామ్రాజ్య వాదానికి వ్యతిరేకంగా ప్రజలందరూ ఉద్యమించాలని వామపక్ష నేతలు పిలుపునిచ్చారు. శనివారం సాయంత్రం అమెరికా అధ్యక్షుడు ప్రపంచ దేశాలపై విధించిన 50 శాతం, టారీఫ్ సుంకాల ప్రక్రియను వ్యతిరేకిస్తూ సిపిఎం, సిపిఐ, సిపిఐ ఎంఎల్, సిపిఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీల ఆధ్వర్యంలో సాగర్ హెూటల్ వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. సిపిఎం ఒంగోలు నగర అధ్యక్షులు చీకటి శ్రీనివాసరావు, సిపిఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకురాలు పద్మ, సిపిఐ నాయకులు కొత్తకోట వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ అప్పుల కుప్పగా మారిన అమెరికా ఆర్థిక వ్యవస్థను కాపాడుకునేందుకు ప్రపంచ దేశాలపై టారీఫ్ సుంకాల పేరుతో వాణిజ్య యుద్ధానికి తెగబడుతుందని దుయ్యబట్టారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ మాట్లాడుతూ అమెరికా టారీఫ్ సుంకం విధించడం వల్ల భారత దేశ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం పడిందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎంఎల్ న్యూ డెమోక్రసి జిల్లా కార్యదర్శి సిహెచ్ సాగర్, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జీవీ కొండారెడ్డి, సిపిఎంఎల్ న్యూ డెమోక్రసి రాష్ట్ర నాయకులు చిట్టిపాటి వెంకటేశ్వర్లు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కాలం సుబ్బారావు, బంకా సుబ్బారావు, వి. బాలకోటయ్య, కె. రమాదేవి, నాయకులు కెఎఫ్ బాబు, సిహెచ్ వినోద్, జి. ఆదిలక్ష్మి, సిపిఐ నగర కార్యదర్శి శ్రీరామ్ శ్రీనివాస్, పీడీఎస్‌యు నాయకులు ఎల్. రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులు రమేష్‌కు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు



కొనకనమిట్ల, మేజర్‌న్యూస్: మండలం లోని చింతగుంట్ల హెచ్ డబ్ల్యు ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు గా పని చేస్తున్న వనిపెంట రమేష్ కు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డ్ లభించింది. ఒంగోలు ప్రకాశం భవన్ స్పందన హాల్లోలో జరిగిన ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల లో ఎస్ఎన్ పాడు ఎమ్మెల్యే విజయకుమార్, రాష్ట్ర మారి టైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య, జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ , డీఈవో కే. కిరణ్ కుమార్ ల నుండి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డ్ ను అందుకున్నారు. ఈ సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందిన ఉపాధ్యాయుడు రమేష్ కు మండల విద్యాశాఖ అధికారులు ఎస్ కే డాంగే షరీఫ్ బరిగె నరసింహారావు , జన విజ్ఞాన వేదిక జిల్లా ఉపాధ్యక్షులు, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు దాసరి గురుస్వామి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామస్థులు అభినందనలు తెలిపారు.

# పంట కాలువకు ఇరువైపులా చెట్లను తొలగించండి

నిజాంపట్నం, మేజర్‌న్యూస్: నిజాంపట్నం పంచాయతీ పసుమర్తిపాలెం లాకుల వద్ద నుండి (గుడ్ వాటర్ ఛానల్) నిజాంపట్నం ఐస్ ఫ్యాక్టరీ దాకా ఉన్న సాగునీటి పంట కాలవ విరువైపులా అనేక రకాలైన చెట్లు పెరగడంతో రైతులు వారి చేలకు నీరు పెట్టేందుకు ఆ కాలవపై నడిచి వెళ్ల లేని పరిస్థితి నెలకొన్నదని రైతులు ఆరోపిస్తున్నారు. ప్రతినిత్యం కాలవపై ఎక్కువ మంది రైతులు వారి చేలకు నీరు పెట్టేందుకు ఆ కాలవపై వెళ్లి వారిచేలకు నీరు పెట్టాల్సి ఉంది ఈ తరుణంలో పంట కాలవ ఇరువైపులా విపరీతంగా ముళ్లపొదలు అనేక రకాలైన చెట్లతో గుబురుగా అల్లుకుపోయి ఆపొదలలో విష పాములు మరియు అనేక రకాలైన విష సర్పాలు చేరి రైతులను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయని రైతులు ఆరోపిస్తున్నారు. ఆ గుడ్ వాటర్ ఛానల్ కింద కొన్ని వందల ఎకరాలు సాగుభూమి ఉంది నారుమల్లు పోసిన దగ్గర నుండి పంట చేతికొచ్చే వరకు రైతులు ఆ కాల్వపై ఇరువైపుల నడచివెళ్లి వారి పొలాలకు నీరు పెట్టవలసిన పరిస్థితి నెలకొంది ఈ తరుణంలో ఆ





కాలవపై నడుస్తానికైన దారి లేక మరియు ఆ చెట్ల పొదలలో పాములు ఉండి రైతులు పాము కాటుకు గురైన సందర్భాలు నెలకొన్నాయి. రైతులు ఆ కాలపై వెళ్ళా లంటే భయభ్రాంతులకు గురవుతు న్నారు. ఎవరికి చెప్పలేని పరిస్థితి. ముఖ్యంగా నిజాంపట్నం గ్రామానికి త్రాగునీటిని అందించే గుండం చెరువు దగ్గర నుండి హైస్ ఫ్యాక్టరీ వరకు కాలువపై ఇరువైపులా చెట్లు పెరిగి ఉండటంతో రైతులు వారి పొలాలు దగ్గరకు వెళ్లలేని పరిస్థితి నెలకొందని అధికారులు స్పందించి కాలువపై నెలకొన్న చెట్లను తొలగించాలని వారు కోరుచు న్నారు. ఈ విషయంపై ఇరిగేషన్ ఏఇ వివరణ : గుడ్ వాటర్ ఛానల్ సాగునీటి కాలువ పై చెట్లు తొలగించాలి ఇరిగేషన్ ఏఇ విజయ్ ని వివరణ అడగగా రైతులకు సాగునీరు అందించే గుడ్ వాటర్ ఛానల్ మా పరిధిలో ఉన్నది కానీ కాల్వపై చెట్లు తొలగించే పనులు మాత్రం సాగునీటి సంఘాల అధ్యక్షులు వారు పరిధిలో ఉందని అయితే వారితో సంప్రదించి త్వరలో కాలువపై ఉన్న చెట్లను తొల గించే ఏర్పాటు చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.



## యూరియా అందక రైతులకు ఇక్కట్లు

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: ఈ ఏడాది ఖరీఫ్ సాగు చేస్తున్న రైతాంగానికి యూరియా అందుబాటులో లేక అవస్థలు పడుతున్నారు.రైతుల అవసరం మేరకు యూరియాను అందించలేక పోవడంతో దానికోసం రైతులు ఎదురుచూస్తున్నారు.శనివారం సాయంత్రం మండలంలోని ఐలవరం గ్రామంలో 220 బస్తాలు,ఓలేరు గ్రామ రైతులకు 220 బస్తాలు లోడు యూరియా లోడు రావడంతో రైతులు ఆధార్ జిరాక్స్ కాపీలతో ఒక్కసారిగా లారీ వద్దకు చేరుకున్నారు.ఏవో బి బ్రహ్మారెడ్డి,వి ఆర్ ఓ కస్తూరి లక్ష్మీ రామకృష్ణలు,పోలీసుల సహకారంతో ఒక్కో రైతుకు ఎకరాకు ఒకటి,అంతకు మించి సాగుచేసేవారికి రెండు చొప్పున అందజేశారు.ఈ సందర్భంగా ఏ ఓ మాట్లాడుతూ మరో రెండు రోజులలో 800టన్నుల యూరియా రానున్నదని,రైతుల అవసరాలు తీరుతుందన్నారు.ముందస్తుగా అందుబాటులో కి యూరియాను తీసుకు రావడంలో అధికారులు,ప్రభుత్వం విఫలమైందని పలువురు రైతులు వాపోయారు.



## రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు

ఉలవపాడు, మేజర్‌న్యూస్: రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా స్థానిక ఎస్ఐ అంకమ్మ, 16వ నెంబర్ జాతీయ రహదారి లోకల్ రూట్ ఆఫీసర్ కె.నర్సింగరావు సంయుక్తంగా స్థానిక దక్షిణ బైపాస్‌ను శనివారం పరిశీలించి, కావలి వైపు నుండి ఉలవపాడులోనికి వచ్చే దక్షిణ బైపాస్‌లో తరచూ ప్రమా దాలు జరుగుతున్నందున ప్రజల భద్రతలో భాగంగా జాతీయ రహదారిపై ఉన్న డివైడర్ను మూసివేశారు. కావలి వైపు నుండి ఉలవపాడు పట్టణంలోనికి వచ్చువారు అండర్పాస్ నుండి తిప్పుకొని రావలసిందిగా తెలిపారు. తదుపరి ప్రమాదాలను, అసౌకర్యాలను పరిగణలోనికి తీసుకొని సౌత్ బైపాస్ మూసివేత నిర్ణయంపై పున: నిర్ణయం తీసుకొనబడుతుందని హైవే అధికారులు చెప్పారు. వారి వెంట సేఫ్టీ సూపర్వైజర్ మధుబాబు ఉన్నారు.

## బీసీ సెల్ జిల్లా కార్యనిర్వాహక సభ్యులుగా జమ్ము మాధవ ఎంపిక



ఉలవపాడు, మేజర్‌న్యూస్: వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మాజీ శాసనసభ్యులు కందుకూరు నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బుర్రా మధుసూదన్ యాదవ్ సూచనతో నెల్లూరు జిల్లా బీసీ సెల్ కార్యనిర్వాహక సభ్యులుగా జమ్మూ మాధవ ఎంపికయ్యారు. ఈ సందర్భంగా జమ్ము మాధవ మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తనపై పెట్టిన బాధ్యతను పార్టీ విజయానికి తన వంతు కృషి చేస్తానని, వైయస్ జగన్మోహన్ రెడ్డికి, బుర్రా మధుసూదన్ యాదవ్‌కి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## యాజమాన్య పద్ధతులపై రైతులకు అవగాహన




దర్శి, మేజర్‌న్యూస్: ప్రస్తుతం రైతులు సాగు చేస్తున్న వ్యవసాయ పంటల్లో యాజమాన్య పద్ధతులు చేపట్టాలని వ్యవసాయ పరిశోధనా స్థానం ప్రధాన శాస్త్రవేత్త, హెడ్ డాక్టర్ పి.సంధ్యారాణి వ్యవసాయ అధికారులకు సూచించారు. స్థానిక కృషి విజ్ఞాన కేంద్రంలో సెప్టెంబరు మాసానికి ఏర్పాటుచేసిన శిక్షణ, సందర్శన కార్యక్రమానికి అధ్యక్షత వహిస్తూ కార్యక్రమానికి హాజరైన వ్యవసాయ శాఖ అధికారులకు ప్రస్తుత పంటల్లో తగు సూచనలు సలహాలు అందించారు. ప్రస్తుతం వాతావరణంలోని ఉష్ణోగ్రతల్లో హెచ్చుతగ్గులను గమనించి పైర్లలో పోషకాలను అలాగే ఎరువులను తగు మోతాదులో అందించాలని, అంతర సేద్యం, కలుపు నివారణ చేపట్టాలని సూచించారు. వ్యవసాయ పరిశోధన స్థానం సస్యరక్షణ ప్రధాన శాస్త్రవేత్త డా.సి.హెచ్.వరప్రసాద రావు, వివిధ మండలాల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ పరిశోధనా స్థానం రీసెర్చ్ అసోసియేట్ డాక్టర్ సుమన్, కృషి విజ్ఞాన కేంద్రం, శాస్త్రవేత్త డాక్టర్ మానస, రైతులు పాల్గొన్నారు.

## అవార్డులు పొందిన గురువులకు సత్కారం



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: భట్టిప్రోలు తమ్మన మల్లికార్జునరావు ఉన్నత పాఠశాల నందు గురుపూ జోత్సవ కార్యక్రమం శనివారం ఘనం గా నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ పులికొండ మల్లికార్జున రావు అధ్యక్షతన నిర్వాహింపబడిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఓలేటి రోజా రమణి,మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి సురేష్ కుమార్ లు పాల్గొన్నారు.వక్తలు గురుపూజోత్సవం ప్రాధాన్యతను వివరించారు. విద్యార్థుల ప్రసంగాలు నృత్య కార్యక్రమాలతో ఆద్యంతం కన్నుల పండుగ గా కార్యక్రమం నిర్వహింపబడింది. సభా కార్యక్రమం అనంతరం జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ఓలేటి రోజా రమణి ని,మరియు పాఠశాల ఉపాధ్యాయులందరినీ కరస్పాండెంట్ ఆధ్వర్యంలో విద్యార్థులు అందరి చేత సన్మాన కార్యక్రమం నిర్వహింపబడినది.పాఠశాల ప్రధానో పాధ్యా యులు చందులూరి రామ కోటేశ్వరరావు, అత్తోట సుగుణ కుమారి,కోటేశ్వరమ్మ ఉమా మహేశ్వర రావు, మురళీధరరావు, బెల్లంకొండ శ్రీనివాస రావు, సుబ్బారావు,అనూల్ హక్, చేబ్రోలు శ్రీనివాసరావు,లక్ష్మీపార్వతి,సత్య రత్నలను ఉపాధ్యాయులను కరస్పాండెంట్ మరియు విద్యార్థినీ విద్యార్థులు సత్కరించారు. ఉపాధ్యాయులు అందరూ కృతజ్ఞతాపూర్వకంగా కరస్పాండెంట్ పులికొండ మల్లికార్జునరావును సన్మానించారు.



## టిడిపి అధ్యక్షులు గౌస్ బాషాకు ఘన సత్కారం

పామూరు, మేజర్‌న్యూస్: టిడిపి పామూరు మండల అధ్యక్షుడిగా బొల్లా నరసింహారావు, టిడిపి పట్టణ అధ్యక్షుడిగా సయ్యద్ అమీర్ బాబు ఎన్నిక కావడం పట్ల టిడిపి ముస్లిం మైనారిటీ సెల్ మండల అధ్యక్షుడు షేక్ గౌస్ బాషా సన్మానించారు. శనివారం పట్టణంలోని మహాలక్ష్మి మిల్క్ పాల డైరీ ఆవరణంలో మర్యాదపూర్వకంగా కలిసి మెడలో పూలదండ వేసి శాలువాతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా గౌస్ బాషా మాట్లాడుతూ రానున్న రోజుల్లో బొల్లా నరసింహారావు, సయ్యద్ అమీర్ బాబు పార్టీ శ్రేణులకు బలం చేకూరుస్తూ మరెన్నో పదవులు అధిరోహించాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నానని పేర్కొన్నారు.



## నమ్మిన వారిని దేవుడు కాపాడి ఆశీర్వదిస్తాడు

పెద్దదోర్నాల, మేజర్‌న్యూస్: దేవుని నమ్మిన భక్తులను ఆయన విలువడు ఎడబాయడు అన్ని విధాలుగా కాపాడి ఆశీర్వదిస్తాడని చర్చ్ ఆఫ్ క్రైస్ట్ డైరెక్టర్ డిపి.యేసయ్య అన్నారు. పెద్ద దోర్నాల మండల పాస్టర్స్,ఇవాంజెలిస్ట్స్ వెల్ఫేర్ సొసైటీ సదస్సు శనివారం సుండిపెంటలో సువార్తికుడు డి. యోహాన్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా డిపి.యేసయ్య మాట్లాడుతూ తప్పిపోయిన కుమారుడు దుర్వ్యసనాలకు పాల్పడి ఆస్తినంతా కాజేసి తండ్రి వద్దకు తిరిగి వచ్చి కుమారుడిగా కాకుండా కూలివానిగా చేర్చుకోమని వేడుకునే సన్నివేశం వివరించారు.ఈ సదస్సులో దోర్నాల మండల పాస్టర్స్, ఇవాంజెలిస్ట్స్ వెల్ఫేర్ సొసైటీ సువార్తికులు తంగరాల సురేష్, శాంతి వర్ధన్, చాట్ల శ్యామ్, ఆనంద్, చాట్ల విజయ్, గౌతమ్ ఎల్లయ్య, రవి, పూర్ణకంటి జాషువా, వై.ప్రకాశం, ఊదర ఏసేబు, ఎలకపాటి ఆశీర్వాదం, తాళ్లూరి ప్రభుదాస్, పలువురు సువార్తికులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఏఈగా భీమానాయక్



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: దోర్నాల విద్యుత్ ఏఈగా బి.భీమ నాయక్ బాధ్యతలు శనివారం స్వీకరించారు. ఈయన చీరాల నుండి బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఇక్కడ పనిచేస్తున్న హనుమా నాయక్ రిలీవ్ అయ్యారు. పలువురు సిబ్బంది శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఏఈ మాట్లాడుతూ రైతులకు, వినియోగదారులకు మెరుగైన సేవలందిస్తానని ఈ సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో తెలుగుదేశం తెలుగు యువత అధ్యక్షులు దొడ్డ శేషాద్రి విద్యుత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పరిశ్రమల కేంద్రం వర్క్ షాపు



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శనివారం పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో వర్క్ షాప్ నిర్వహించారు. బ్యాంకుల నుండి రుణాలపై అవగాహన కలిగించారు. వర్క్ షాప్ రాంప్ కార్యక్రమంలో భాగంగా ఔత్సాహక పారిశ్రామికవేత్తలకు బ్యాంకుల నుండి రుణాల కోసం వెళ్ళినప్పుడు తప్పనిసరిగా ఉద్యమ సర్టిఫికేట్ ఖచ్చితంగా కావాలని పరిశ్రమల శాఖ జిల్లా జీఎం. బత్తుల శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంతనూతలపాడు ఎంపీపీ. బుడంగుంట విజయ, ఎంపీడీవో డీఎస్సీ.ప్రసాద్, పరిశ్రమల శాఖ ప్రోత్సాహక అధికారులు గోగినేని థామస్, సరస్వతి, ధనలక్ష్మి, టైలరింగ్ విభాగానికి సంబంధించి మర్యాద మహిళలు పాల్గొన్నారు. బ్యాంకు లోన్‌కు ఆధార్, పాన్ బ్యాంక్ అకౌంట్‌కు అవసరమని జియం.శ్రీనివాసరావు పేర్కొన్నారు.